# వారణాసి శ్రీ రామకృష్ణ కధలు - కబుర్లు





**15.**ఆడవాళ్ళ చిత్తం **12-04-26**

ఈ రోజు ఆదివారం అని మర్చిపోయాను. మీకు కూడా ఇట్లనే జరుగుతుంది .కానీ మా ఎదురు ఇంటి ఆమె వాళ్ళ పిల్లాడితో " తొందరగా వెళ్లి ఇరవై రూపాయల వెల్లుల్లి ఇరవై రూపాయల అల్లం పట్టుకురా ... పీతల కూర తొందరగా పొయ్యి మీద వేస్తాను " అన్నది . అప్పుడు నేను అహో నేడు ఆదివారం కదా అని గుర్తు తెచ్చుకున్నాను .

మా ఎదురింటామకి ప్రొగింటామె వున్నది . ఆమె కలగ చేసుకొని " అరకేజీ పీతలకు అంత మసాలా ఎందుకు ? " అన్నది

ఇందుకు మా ఎదురింటామే "మసాలా గట్టిగా పడక పోతే నీ మనుమరాలు తినదు తల్లా " అన్నది .

ఈ మనమరాలు అనబడిన పిల్ల డిగ్రీ తప్పి 3 సంవత్సరాలుగా హోము గార్డు సెలక్షన్ కు ట్రై చేస్తున్నది. అంటే ఈ పిల్ల 25 దాటే వుంది . ఎట్లా ఇట్లా చూసినా మా ఎదురింటామెకు 40 దాటాక తప్పదు . అయితే పొరుగింటామెకు 10 సంవత్సరాల బాబు వున్నాడు . వాడి వయసును బట్టి వాడి తల్లికి 35 వుండొచ్చును అనిపిస్తుంది . ఆమె అలానే కనిపిస్తుంది కూడా .

పైన చెప్పిన " మనుమరాలు" అన్న వరుస ప్రకారం— 40 యేండ్ల ఆమె —-- 35 ఏండ్ల ఆమెతో " నేను నీ కూతురుని" అంటూ వరుస కలుపుతున్నది . పనిలో పనిగా తన 25 ఏళ్ల పిల్ల వయస్సును ఎంతో కనిష్టానికి తగ్గించుకొచ్చేసింది .తల్లిప్రేమ కోద్దీ కావచ్చు .

ఇప్పుడు నేను మీకిచ్చే లెక్కేమిటంటే ? మనుమరాలు అనబడ్డ 25 ఏండ్ల పిల్ల వయస్సు ఎంతకు తగ్గింది అని? 25 ఏండ్ల వయసు గలిగిన మనుమరాలు వున్నా 35 ఏండ్ల ఆమె వయసు ఎంతకు పెరిగింది అని ?

దీనికి మీరు సమాధానం చెప్పలేక పోతే ఛాయస్ కింద మీరు ఇంకో ప్రశ్నకు సమాధానం చెప్పవచ్చు .

" నేను నీ కూతుర్ని , నాకూతురు నీ మనుమరాలు " అని 35 ఏండ్ల ఆమెతో వరుసకలుపగల ధైర్యం 40 యేండ్లు కల ఆమెకు ఎందుకొచ్చింది ? ఎట్లా వచ్చింది ? 25 ఎండ్లు వయసు కల పిల్ల తన మనుమరాలు ఐ - తన వయస్సు ఎంతో పెరిగి పోతూ ఉంటే ఆ 35 యేండ్ల ఆమె అందుకు ఎందుకు ఎందుకు ఓర్పు పట్టింది ?? ఎందుకు తామా ఇంచుకున్నది ?

మీకు చాయిస్ కింద ఇచ్చిన 2 ప్రశ్నకు నా సమాధానం –

"నేను పీతల కూర వండుతున్నట్లు ఈ పొరిగింటి ముండకు తెలిసింది కాబట్టి రుచి చూడమని కాస్త కూర పెట్టక తప్పదు . ఏ లాభం లేకుండా వుట్టినే కూర పెట్టటం ఎందుకు ?. నా వయసు కొంచెం తగ్గించుకుంటే సరి" అని మా ఎదురింటామే అనుకున్నది .

"నేను దాని పీతల కూరకు ఆశపడి నన్ను ఎమన్నా నేను పడతాననే ధైర్యంతో నా సవితి నావయస్సు పెంచేసింది" ఓర్పు పట్టుకుంటే పోలా? " కూర దక్కుతుంది గదా ? " అని మా ఎదురింటామెకు పక్కింటామె అనుకుంది.

పై 2 వ ప్రశ్నకు , ఆడవారి చిత్తం తెలిసిన వారు ఎన్ని సమాధానాలనైనా రాయవచ్చు .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కధ .

14.ఆమె తృప్తి కోసం **10-04-26**

" మనం అప్పీల్ కు పెడదామండీ" అన్నాడు అగ్నిహోత్రావధానులు గారు .

' మనమెందుకు అప్పీల్ కు వెళ్ళటం ? ఈ కేసు మనం గెలిచాము . నాలుగేళ్లు లా పుస్తకాలన్నీ తిరగేసి , వాదనకి పై వాదన చేసి మిమ్మల్ని గెలిపించాను . వెళితే గిలితే మన ఎగస్పార్టీ అయన పోతాడు . మనకేమి దురద ?ఫది కోట్ల పైన విలువైన ఆస్థి మీ సొంతమైంది గా "

" అవును అనుకోండి..కానీ నేను కోర్టుకు బయలు దేరినపుడు మా ఆవిడకు బదులు మా అమ్మ ఎదురొచ్చింది . ఈ విజయం మా అమ్మ ఖాతాలో పడితే నా ఇల్లాలు నన్ను ఊరుకోదు . ఎంత ఖర్చైనా సరే , ఆమె తృప్తి కోసం అని ఓ అప్పీల్ వేద్దాము .మీరుకాదనకూడదు "

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కధ

13. 300 -500 -1000 09-04-26

—-“మూడొందలు –ఐదొందలు —-వెయ్యి “ ఏ టోకెన్ రాయమంటారు ? “ అని ఆ హాస్పిటల్ రిసెప్షన్ కౌంటర్ లో కూచున్న అమ్మాయి అడిగింది .

—“ ఏ టోకెన్ రాస్తే ఏ డాక్టర్ దెగ్గరికి పోతాను ? 300 అంటే డాక్టర్ .500 స్పెషలిస్ట్ డాక్టర్ -1000 అంటే సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ అనుకుంటాను . నాకు 1000 రూపాయల టోకెన్ రాయండి “

—- “ అంకుల్ అలాకాదు ఇక్కడఉన్నదందరూ సూపర్ స్పెషలిస్టులే . ఇది గ్యాస్ హాస్పిటల్. అంటే మీలాగా గ్యాస్ట్రిక్ ట్రబుల్ తో బాధపడే వారు వచ్చే హాస్పిటల్ .ఈ వూరు మొత్తానికి మాదే పేరు కాబట్టి ఇక్కడి కి మస్తు మంది వస్తారు . అందరూ గ్యాస్ పేషేంట్లే కాబట్టి . ఎప్పుడు ఎవరు ఏ బాంబు వేస్తారో ఎవ్వరమూ ఊహింలేము. అట్లా అని వారిని ఏమీ అనలేము వారి ప్రాబ్లెమ్ ఆదే కాబట్టి-అందుకోసమే ఇక్కడకు వచ్చారు కాబట్టి . ఎవరు ఎమితిని గ్యాస్ తెచ్చుకున్నారో తెలియదు కాబట్టి ఆ బాంబు ఏమి వాసనా విడుదల చేస్తుందో చెప్పలేము . -ఒక్కోసారి ఎంత భయంకరమైన వాసన వేస్తుంది అనేది మీరు ఊహించలేరు కూడా . గ్యాస్ ట్రబుల్ వారు వూరికే త్రేంన్చు వుంటారు. అప్పుడు ఏమి వాసనా విడుదల అవుతుందో కూడా ఊహించలేము .ఇక అడా లేడీస్ కూడా వస్తారు . వారు హెల్త్ కోసం డైటింగ్ కోసం , ఆదా కోసం , అందం కోసం అందుకోసం ఇందుకోసం అంటూ ఏమి ఫుడ్ తిని గ్యాస్ తెచ్చుకున్నారో దేముడికి కూడా అర్ధం కాదు . 300 టోకెన్ వాళ్ళను ఆ పక్క రూంలో కూచో పెడతాము .500 ఇచ్చిన వాళ్ళను ఈ పక్క రూమ్ లో కూచో పెడతాము . అందులో అరగంటకొక సారి ఆటోమేటిక్ గా పెర్ఫ్యుము స్ప్రే అవుతుంది . 1000 లకి అంటే మీరు వెళ్లి హాస్పిటల్ వెనకాల వున్నా పబ్లిక్ గార్డెన్ లో చెట్టుకిందా కూచో వచ్చు . డాక్టర్ గాబు మిమ్మల్ని చూడటానికి పిలిచినప్పుడు మేమొచ్చి మిమ్మల్ని కేకేస్తాము “

12.. అవ్వ అవ్వా తన్నుకు చస్తే – **06-04-26**

“అవ్వా అవ్వా తన్నుకు చస్తే తాత జాతకం బయటపడింది “ అన్న సామెతను మీరు ఎప్పుడైనా విన్నారా . వినలేదు . ఎందుకంటే అది ఇప్పుడే నేను కనిపెట్టి రాసిన సామెత కాబట్టి .

తాత అనే అయన చచ్చిండు . కానీ అయన ఇద్దరు భార్యల మధ్య పోరు మాత్రం చావలేదు .

" నీది పెంట మొహమని నేను నీ కన్నా నేను అందగత్తెనని ఆడు నన్ను కట్టుకున్నడే" అన్నది చిన్నవ్వ రోషంగా .

" ఆడు శ్రీకృష్ణ పరమాత్ముడే - 16000 మందికి ఒక్క నెంబర్ తక్కువ పడ్డాదని నిను కట్టుకున్నడు . నిన్ను వలచి కాదె పాచి మొహమా . ఆడు కృష్ణుడు నేను రుక్మిణీ రాణిని అయితే . నేను లేచేటప్పటికి మాకు పాచి పని చేసి పెట్టాల్సిన వేస్ట్ ముండవే నీవు" అని పెద్దవ్వ అన్నది . సవతుల మధ్య తగాదా ఎన్నటికీ ముగియదు . తగాదా సాగినకొద్దీ తాత సంగతులు ఇతర సంగతులు ఎన్నో బయటపడతవి .

నేను సృష్టించిన సామెత మీకు అర్థం అవటం కోసం పై విష్యం ఉదాహరణ కోసం అని రాసాను .

అమెరికా ఇరాను లు అనేవి అవ్వలు అయితే - మన వంటింట్లోని / టిఫిన్ సెంటర్ లోని గ్యాసు బుడ్డి ఒక తాతః .

యుద్ధము మూలంగా "గ్యాస్ జీ" తాత యొక్క అసలు సంగతులు బయట పడుతున్నాయి . ఇందులోనుండి ఇంకో సంగతి కూడా బయట పడింది . అదేంటంటే " అట్టు కు ఎదురు లేదు " అని .

గ్యాస్ దొరకటం కష్టంగా మారినందువల్ల - టిఫిన్ సెంటర్ వారు గ్యాస్ అదా చేయాలని - ఉడికీ ఉడకని ఇడ్లీ - వేగీ వేగ ని పూరీలు బజ్జీలు బొండాలు చెపాతీలు ఇస్తున్నారు . చల్లని సాంబారు కూర్మలు వేస్తున్నారు . కానీ అట్టు సంగతి అట్లా కాదు . అట్టు దెగ్గరికి వచ్చే సరికి వారి పప్పులు ఉడకవు . గ్యాస్ ఎంత ఖర్చైనా గాని ఆ దళసరి అట్లా పెనం చక్కగా కాలాల్సిందే - అప్పుడు గానీ దాని మీద అట్టు ఎర్రగా కాలదు - - కాలినపుడు కానీ ఆ అట్టు పెనం మీద నుండి ప్లేటు లోకి రాదు . దీనికోసం ఎంత గ్యాస్ ఖర్చైనా సరే ఓనర్లు ఓర్చుకోవాల్సిందే .అత్తుయొక్క మొండితనం ముందు మోకరిల్లాల్సిందే . అవ్వ అవ్వ తన్నుకు చచ్చినపుడు తాత సంగతులు బయటపడినట్లు - అట్టు యుద్దానికి దడవకుండా ఎట్లా గట్టిగా నిలబడ్డాది అనే సంగతి మనకు బయట పడింది . అట్టు భలేది కదా ?

11. ఋగ్వేదం పై ఓ అవగాహన కోసం { రొండులో /ఒకటి }5-04-26

భారతీయులకు వేదాలు అనేవి వున్నాయి అని ప్రపంచములోని విద్వాంసులందరికీ తెలుసు . కానీ అందులో ఏముంది ? ఏ విషయాలు వున్నాయి ? అనేది చదివి తెలుసుకొని ఒక

అవగాహన పొందటం అందరికీ సాధ్యం కాదు కాబాట్టి - వేదాలలో మొదటిది మరియూ ముఖ్య మైనది ఐన ఋగ్వేదము పట్ల ప్రపంచ ప్రజలకు ఒక అవగాహన కల్పించే ఉద్దేశ్యం తో యునెస్కో వారు ఒక వ్యాసాన్ని విడుదల చేసారు . ఆ వ్యాసం నుండి ఈ విషయాలు సేకరించి - మధ్య మధ్య నా అభిప్రాయాలూ విశ్లేషణల తో కలుపుకొని ఇది రాసాను . ఇది మీరు కోరుకున్నట్లు డీప్ డివోషన్ వ్యాసం కాదు . వివిధ సమాజాల జనుల మీద అవగాహన కోసందీనిని యునెస్కో వారు రూపొందించారు . —-----------

ఈ భూమి - ప్రతి రోజూ తాను చూసేదీ– చేసేదీగుర్తుకు ఒక పుస్తకంలో రాసిపెట్టుకుంటుంది అనుకుంటే - ఋగ్వేదము ఆ పుస్తకం లోని ఒక పేజీ వంటిది .----------------

భారత దేశము ఆర్య ప్రజల దేశము . ఎక్కవగా నార్త్ ఇండియా . ఆర్యులు అన్నపుడు ఒక్క బ్రాహ్మలు అనే కాక రిగ్వేద కాలము నాటి కుల విభాగాలు అన్నీ కూడా కలుపుకుని,.అందరూ కలిసి అని —--- . ఆర్యుల యొక్క ఆలోచనలు - అనేక విషయాల మీద వీరు వెలిబుచ్చిన అభిప్రాయాలు , వివిధ విషయాల పట్ల వీరి దృక్పదము , వీరు అలవర్చుకున్న ప్రవర్తనా నియమావళి , అంతా కలిసి ఆర్య సంస్కృతి అనిపించుకుంటుంది . ఈ ఆర్య సంస్కృతి - దానిలో లో వున్నా మంచి విషయాల కారణంగా ఆసియా ఖండము అంతటా విస్తరించింది. రష్యా కు కూడా విస్తరించింది .--------- ఒకనాటి ఆసియా ఖండము లోని ప్రజల నుండి గ్రహించ వలిసిన జ్ఞనాన్ని - ఒక్క ఆర్యులు- మాత్రమే భద్రపరుచు కున్నారు అవి వేదాలు అనబడినవి .ఆర్యులకు మాత్రమే ఈ ఆలోచన వచ్చింది .అందువలన వేదాల వంటివి మరొకరికి లేవు —- . ఇవి అపౌరుషేయాలు లేదా రచయిత అనే వాడు లేని గ్రంధాలు . ఒకరి మెదడులోనుండి ఇంకొకరి మెదడులోకి పంపించటం - అనే ప్రక్రియను వాడి ఆర్యులు వీటిని తరం తరువాత మరుసటి తరం కు అందచేస్తూ వచ్చారు . —------ లిపి వాడుకలోకి వచ్చినాకా - వేదాలు గ్రంథ రూపం తీసుకున్నాయి . —- ఒక వ్యక్తి ఎప్పటివో యాభై ఏండ్ల క్రితపు సంగతులు చెపుతున్నాడు అంటే అతడు తప్పక యాభయ్ ల పైబడిన వ్యకి అని చెప్పక తప్పనట్లు -వేదాలు ఎన్నోప్రాచీన మైన సంగతులు { ప్రాధమిక మైన సంగతులు } ప్రస్తా వీస్తూ ఉండటం బట్టి - వేదాలు ప్రాచీన మైనవని అయినాయి. . —-- ఈ సందర్భంగా నా అభిప్రాయం - ఒక వ్యక్తి తన తాత నుండి , {ఈ తాత తన తాత నుండి తెలుసుకున్న విషయాలను } తెలుసుకున్న అనేక విషయాలు చెపుతూ వున్నాడు . ఆ సంగతులు 200 - 300 ఏండ్ల క్రిందవి . కానీ మాట్లాడుతున్న వ్యక్తి వయస్సు ఎంత ? 200 కాదు.100 కూడా కాదు. గతం పట్ల ఆసక్తి కలిగి తెలుసుకొని దానిని విశ్లేషిస్తూ మాట్లాడిన వ్యక్తుల గురించి చెప్ప వలిసి వచ్చినపుడు - వారు 400 లేదా 500 సంవత్సరాలు పైగా బ్రతికిన మనుష్యులు అని చెప్పటం ఆర్యుల అలవాటు. {ఇతడు తన పూర్వీకులను కూడా బ్రతికిస్తూ వున్నాడు కాబట్టి } ఈ పద్ధతిగా అనేక వందల సంవత్సరాలు బ్రతికిన వ్యక్తులు భారతీయ పౌరాణిక సాహిత్యంలో కనపడతారు - వీరందరూ నిజంగా అంత కాలం బ్రతికారని మాత్రం కాదు .------- అలాగే కొందరు తాము వున్నా కాలం కన్నా ముందు కు అలోచించి - ఆ ఆలోచనల సారాన్ని

రాబోయే ప్రజల ఉపయోగం కోసం బోధిస్తారు.  ఈ వ్యక్తుల యొక్క ఆలోచన నిజంగానే భావి తరాలను ప్రభావితం చేసి - వారి జీవితాలని సుఖమయం చేసినపుడు - వారిని చిరజీవులు అన్నారు . నిజముగా చిరంజీవులు - మరణం ఎరుగని వారు ఎవరూ లేరు. —-- ఈ విషయాలను గణన లోకి తీసుకోకుండా - మన పూర్వీకులలో చిరంజీవులు - 400 లు 500 ల ఏండ్ల పాటు బ్రతికిన వారు వున్నారని మనవారు ఎంతో ఈజీ గ నమ్ముతుంటారు .

——-- వేదాలలోని ఋగ్వేదం  లిఖిత రూపంలోకి వచ్చాక - దరిదాపు 30 రకాల లిఖిత ప్రతులుగా లభ్యం అవ్వసాగింది  . ఈ ఋగ్వేద ప్రతులలో -ఒక దాని కి ఒకటి విభేదించే విషయాలు –  అలాగే  గతం లో స్పష్టత లేని  విషయాలపై  - స్పష్టత నిచ్చే  వివరణలు వున్నాయి. భారత సమాజం  గురించి , హిందూ మతము గురించి అర్ధం చేసుకో దలుచుకున్న వారు , ఋగ్వేదాన్ని ప్రామాణికంగా తీసుకుంటారు .  చాలా సందర్భాలలో ఋగ్వేదము భారతీయ సంస్కృతినే కాక అనేక ఇతర సంస్కృతులను కూడా ప్రతిబింబిస్తూ ఉంటుంది .కారణం ఆర్యులు అనేక భూభాగాలకు వలసలు పోయి వస్తూ ఉండటమే .

——-- ఋగ్వేదము ఆర్యులు రూపొందించుకున్న  పాటలను - ప్రార్ధనలను కలిగి ఉంటుంది .ప్రార్ధనలు ఎక్కువగా ప్రకృతి పైనా,   అది కలిగి వున్న  సెక్తి పైన ఉంటాయి  , ప్రకృతి  శెక్తిని వాడుకోవటం కోసం - దానికి మనము సమర్పించ వలిసిన  బలుల గురించి కూడ ఋగ్వేదము తెలుపుతుంది .----  ప్రకృతి యొక్క , ప్రశాంతత /అందము లేదా  సెక్తి వంటివి మానవుల బుద్ధి వికాసము మీద , ఆలోచనల మీదా  చూపే ప్రభావాన్ని కూడా ఋగ్వేదము గుర్తించింది . —  ఋగ్వేదము కానీ మరియొక వేదమును కానీ వినిపించటానికి ప్రత్యేక మైన ఉచ్చారణ ఉంటుంది . ఈ ఉచ్చారణను ఆధారం చేసుకొని - తొలినాటి ఆర్యులు తాము మాటలను పలికే విధానానికి {వుచ్చారణ కి }  కూడా ఒక శాశ్వతత్వం కల్పించటానికి పూనుకున్నారని తెలుసుకోవచ్చు .  —- ఈ నాడు మనము వేదాన్ని వింటూ  - వేల తరాల కింద మనవారు ఈ మాటలను ఉచ్చరించిన తీరు ఇదేనా ? అని ప్రశ్నించు కోవచ్చు .

——--సంహిత అంటే చెదురు మదురుగా వున్నా విషయాలన్నింటినీ ఒక దెగ్గరకు  కూర్చినది అని . ఋగ్వేదానికి - ఋగ్వేద సంహిత అని వున్నది - ఇది ఋగ్వేదంలో చెదురు మదురు గా వున్నా  అనేక విషయాలను ఒక దెగ్గర కూర్చి అంద  చేస్తుంది .   ఇది కూడా  ఏ ఒక్కరి చేతనో రూపొందించ బడలేదని -  ఋగ్వేద సంహిత  తనకు తానుగా ప్రకటించుకుంటుంది .

——- ఋగ్వేదము లేదా వేదాలలోని విషయాలను ఎవరూ సేకరించి ఒక చోట పొందుపరచలేదు . ఋషులు వాటిని చూసి అనుభూతి చెంది న వాటికి వాక్ రూపం ఇచ్చారని ప్రతీతి.   .     Gritsamada -వ్యవహార నామం భార్గవ లేదా భృగు అనే ఋషి ఋగ్వేదం లోని ఎక్కువభాగాన్ని దర్శనం చేసాడు అని ..  విశ్వామిత్రుడు, వామదేవుడు, అత్రి , భరద్వాజుడు ,

వసిష్ఠుడు , కణ్వ అనే మహాఋషులు భృగు మహర్షి వదిలివేయగా మిగిలిన  దానిని దర్శనం చేశారు.అని నమ్ముతారు .

—---దేముని మీద కల ప్రేమతో స్తోత్ర పాఠాలు చెప్పే వారు అని – ఏదన్నా బలి ఇచ్చేటపుడు ఆవేశంతో స్తోత్ర పాఠాలు చెప్పేవారు అనే రెండు వర్గాలు ఉంటాయి .ఆవేశంతో చెప్పేవారు ప్రజలకోసం అని ప్రజలకు సమీపంగా ఉండటం కోసం అని చెపుతారు .  వీరి ఇద్దరియొక్క స్తోత్రాలు ఋగ్వేదంలో కనపడతాయి .--- . ఇందులో మొదటి దానికి ఉదాహరణ స్తోత్ర పాఠం/ మంత్రం  తరువాత చెప్పే “నమః “ అనే మాట . రెండో దానికి ఉదాహరణ “ “స్వాహా “ అనే మాట . స్వాహా అంటే ఇది ఇక నాదికాదు నీకు అర్పణ చేస్తున్నాము అని . ఇట్లా అని మీరు ఏదన్న వస్తువు అగ్ని లో వేస్తారు . అంటే ఆ క్షణం నుండి ఆ వస్తువు మీది కాదు అని . కాదు నాదే అని వెనక్కు తీసుకోవాలన్నా మీ వల్ల   కాదు . అది అగ్నిది అయింది కాబట్టి అయన దాన్ని తీస్కొని - అందుకు ఆనవాలుగా మీకు బూడిద మిగుల్చుతాడు . బూడిద ను పట్టి వస్తువును ఆనవాలు పట్టవచ్చు - కానీ ఆ వస్తువు ఇక లేదు . స్వాహా అయిపోయింది

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా  శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి

ఋగ్వేదం పై ఓ అవగాహన కోసం {2 అఫ్ 3}  06-04-26

ఋగ్వేదంలో అనేక  రకాల శ్లోకాలు ఉంటాయి .        ఈ శ్లోకాలలోని  ఎక్కువ శ్లోకాలు ఇంద్రుడు, అగ్ని , వరుణుడు , గురించి  ఉంటాయి .        వీరిగురించే  ఎందుకంటే - ఆనాటి జనసామాన్యం లో దేముళ్ళు అంటే వీరే అనే భావము నాటుకు పోయివుంది కాబట్టి . కొన్ని శ్లోకాలు “ ఇది కేవలము కవిత్వము”లా ఉంటాయి  . ఉషోదయము , సంధ్యా సమయము లో చదువ వలిసిన శ్లోకాలు,   తుఫాను గాలులు , మెరుపు లు వచ్చినపుడు చదవ వలిసిన శ్లోకాలు కవిత్వము లా ఉంటాయి . అనగా చూసిన యదార్ధము కన్నా వర్ణన ఎక్కువ కలిగి  వుంటాయని . — బలులు ఇచ్చేటపుడు మాత్రమే చదవవలిసిన శ్లోకాలు కొన్ని ఉంటాయి . భగవంతుడికి ఏదో ఒకటి ఇచ్చి మంచి చేసుకోవటం - అనే ఆలోచన నుండి పుట్టిన శ్లోకాలు కూడా  కొన్ని ఉంటాయి . —----------
ఇక అగ్ని దేముడు ఒక్కడే అనేక రూపాలలో వున్నాడని  ఋగ్వేదము చెపుతుంది  అందువల్ల అగ్ని యొక్క ప్రతి రూపానికి వేరు వేరు శ్లోకాలు ఉంటాయి .

——-  ఇప్పుడు మనము అగ్ని దేముని గురించి ఋగ్వేద రూపకర్తలు యొక్క  ఆలోచనలు ఏమిటో చూద్దాము  —- -మాక్స్ముల్లర్ అనే జర్మన్ పండితుడు  అగ్ని యొక్క రూపాలపై  - ఆర్యులకు కల అవగాహనపై విస్మయం చెంది - “ చూడండి ఈ వేదాలు  ఎంత గొప్ప ఆలోచనలు చేశాయో ? “ ఇవి ఎంత పరిపక్వతతో ఉన్నాయో ? అని ప్రపంచానికి ప్రకటించాడు .

--------- అగ్ని దేవునికి వాహిని- అనగా గాలిమీద ప్రయాణించే వాడు అని , . పావకుడు అనగా - అన్నింటిని పూజార్హం చేసే వాడు అని .... హవ్య వాహన అనగా - తనకు సమర్పణ చేసిన వెన్నను తీసుకొ పోయే వాడు - అని కొన్ని ఇతర పేర్లు వున్నాయి . -----నా వివరణ– అగ్ని ఏది తీసుకు వెళ్లినా - తాను తీసుకుపోయిన దాని యొక్క ఆనవాలు { బూడిద} ను వదులు తాడు . కానీ ఒక్క వెన్న /నేయి విషయములలో ఇట్లా చేయడు. ఇందువల్ల నెయ్యి అగ్నికి అత్యంత ప్రియమైందని నిర్ణయించారు .------

-----సూర్యుడు, మెరుపులు , పిడుగులు అగ్ని యొక్క అవతారాలు . చంద్రుడు సూర్యునికి జతగాడు . సూర్యుడు చంద్రుని జతలో ఉంటే {అంటే సూర్య చంద్రులు ఇద్దరూ ఆకాశంలో కనపడిప్పుడు - కనపడే సూర్యుడిని అగ్ని సోముడు అంటారు . పగలు తరువాత రాత్రి - వేడిమి తరువాత చల్లదనం - భార్య మరియూ భర్త వంటి జతలు ఈ ప్రపంచాన్ని సవ్యంగా నడిపించటం కోసం ఏర్పరచ పడిన జతలు. ఇలాంటి జతలు ఏవైనా సరే అవి అన్నీకూడా అగ్ని సోముని రూపాలే, అని చెప్పబడ్డాయి ---- .

--------ఋ గ్వేదము ప్రకారము విశ్వపురుషుని మెదడు లోనుండి వెలువడిన వాడు సోముడు లేదా చెంద్రుడు కాగా - సూర్యుడు విశ్వపురుషుని నోటిలోనుండి వెలుబడిన వాడు . --- నా వివరణ - శుక్లపక్షం కృష్ణ పక్షము అంటే అమావాస్య రోజులు, పున్నమి రోజులు ఏర్పడటం గురించి ఏవో పౌరాణిక కథలు ఉంటాయి . కానీ విశ్వ పురుషుడు తన మెదడుకు విశ్రాంతి ఇవ్వటమే చంద్రుని లోని కళలకు కారణమని మన పూర్వికులు భావించారని నేను తలుస్తాను . విశ్వ పురుషుడు నిద్ర లేచి అవలించగానే సూర్యుడు మనకు కనపడి , ఆ ఆవలింత ముగియాగానే కనుమరుగై పోతాడని మన పూర్వికులు మరొక వూహ కూడా చేసినట్లు కనపడుతుంది . సుప్రభాతము అనేది దేముని నిద్రలేపి నువ్వు ఆవలించి మాకు ఆ సూర్యుని / వేడిమి / అగ్నిని ఇవ్వు అని కోరటం కోసం కూడా కావచ్చు . ------

--- స్త్రీలలో ని పునరుత్పత్తి సామర్థ్యాన్ని కలుగ చేసే వాడు కూడా అగ్ని ఏ . అప్పుడు అయన పేరు ధాతు అగ్ని . - వేడి నీటికీ చల్లని నీరు కలిపి నట్లు వుండే వేడిమి గర్భస్థ పిండానికి వేడి అవసరము . వీటిని అందించే వాడు కూడా సూర్యుడు/ అగ్ని ఏ . ఈ పని చేసేటప్పుడు అగ్ని యొక్క పేరు సమాగ్ని . -----

-----స్త్రీలలో సంతాన లేమి , పురుషులలో వీర్యలేమి కలుగ చేయు వాడు కూడా అగ్ని ఏ . ఇప్పుడు ఇతని పేరు మాంద్యాగ్ని. స్త్రీ పురుషులు ఇరువురిలో కనపడే సంతాన లేమికి మాంద్యాగ్నికారణము కాబట్టి ఈ లక్షణాన్ని అగ్ని మాంద్యము - వంట్లో వేడిమి లేకపోవటంగా చెపుతారు . ----

శరీర తత్వమును నిర్ణయిస్తూ అనేక అగ్నులు ఉన్నవని వేదము చెప్పగా - ఆ అగ్ని లేమి కలిగిప్పుడు ఏమి చేయవలెనో ఆయుర్వేదము చెప్పింది అని నా అభిప్రాయము.

——-శరీరములో మొత్తము 13 అగ్నులు ఉండగా అవి మొదట మూడు విభాగాలుగా విభజించ పడ్డాయి - మొదటిది - జఠ రాగ్ని Jatharagni (ఇది ఒక్కటే ఒకటి 1), భూతాగ్ని Bhutagni (ఇందులో ఒక 5} అగ్నులు , ధాత్వగ్ని Dhatvagni (ఇందులో ఇంకో 7},అగ్నులు వున్నవి——-

—- జఠరాగ్ని —- అగ్ని కట్టెలోని సారాన్ని మండించి బూడిద మిగిల్చి వెళ్లినట్లు - జఠరాగ్ని ఆహారం లోని సారాన్ని శరీరం లో తాను వున్నా ప్రాంతాలకు తీసుకుని వెళ్లి -బూడిద అనదగ్గ దాన్ని అంటే మలాన్ని విసజిస్తుంది ——-

——- భూతాగ్ని అనగా పంచ భూతాలలో వున్నా అగ్నులు అని .ఇవి 1- పార్థివ అగ్ని - నేలలో వుండే అగ్ని 2. ఆప్యాగ్ని - నీటిలో వుండే అగ్ని 3- తేజోఅగ్ని - మంటలు / సూర్యునిలో వుండే అగ్ని 4- వాయవ్యా గ్ని- గాలిలో వున్న వేడి 5. నభస అగ్ని – విస్వంతరాళంలో ఉన్న అగ్ని——

——- ధాత్వగ్ని - అంటే శరీరానికి చెందిన అగ్ని 7 రకాలు - 1. రాసాగ్ని- - తినబడిన దానిలోనుండి శరీరానికి సెక్తిని అందించే అగ్ని 2. రక్తాగ్ని- రక్తంలో వున్నా వేడి అనే అగ్ని )3- మాంసాగ్ని - శరీరపు కండరంలో వున్న అగ్ని , 4- మేదాగ్ని- శరీరపు కొవ్వులో ని అగ్ని 5. ఆస్థిఅగ్ని - ఎముకలోని అగ్ని 6. మాజ అగ్ని- నరాలలో వున్నా అగ్ని 7. శుక్రగ్ని - సంతానాన్ని ఇవ్వటంలో కారణం భూతుడైన అగ్ని ——-.

——-పై విషయాలు అగ్నికి అనేక పేర్లు ఇవ్వటమే కాక - వేదకాలపు నాటికే భారతీయులు శరీర నిర్మాణాన్ని , సృష్టి నిర్మాణాన్ని అర్థం చేఉకున్నారని తెలుపుతుంది . ఈ అగ్ని దేముని విభజన ఏ భారతీయ వేదాలకు విశ్వ విఖ్యాతిని తెచ్చిపెట్టింది.-------

——-పై దానిలో సుక్రాగ్ని అని వున్నది కదా? - సంతానము కోరే వారు యజ్ఞము చేయగా యజ్ఞ పురుషుడు వచ్చి పాయసము అందించినట్లు కధలు ఉంటవి . వారు యజ్ఞము చేసి ప్రసన్నము చేసుకున్నది శుక్రాగ్ని ని . ఆ అగ్ని ఇచ్చింది పాయసము అంటే వేడి వేడి పాల పాయసం అని కాక- అది రీ ప్రొడక్టీవ్ ఆర్గాన్స్ కి తగిన వేడిమిని ఇచ్చాడని —

— సూర్యని రూపాన వున్న అగ్ని గర్భము నిలవటానికి తోడ్పడతాడు . ఈ తోడ్పాటుకు విటమిన్ డీ అని నేటి పేరు. అగ్ని హోత్రము వలన గర్భవతి కావటము - గర్భిణీకి లాభం జరిగినాట్లూ ప్రస్తావనలు లేవు —- .

సూర్యుని వేడిమీ వల్ల గర్భానికి మేలుకలుగుతూ ఉండటం వల్ల - సూర్యుని వేడిమి వలన వలన వోక స్త్రీ  గర్భవతి కావటానికి అవకాశాలు ఏమన్నా పెరుగుతాయా పెరుగుతాయన్న ఆలోచనలకు కథా రూపమే  కర్ణుని జననకథ —--- .

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి

ఋగ్వేదం పై ఓ అవగాహన కోసం { 3 అఫ్ 4)   07- 04-26

ఋగ్వేదంలో పేర్కొన బడిన అగ్ని దేముని గురించివివరం  తెలుసు కుంటూ వున్నాము —-- స్వయంగా సృష్టి ఐన అగ్ను లే  కాక   మానవ సృష్టి ఐన అగ్నులు -కూడా దేముని రూపాలే అని చెప్పబడ్డది —.వాటిలో కొన్ని —-

—-గార్హపత్యాగ్ని - గృహస్థులు సృష్టించుకొని  నిత్యమూ  పూజించ వలసిన  అగ్ని , ఇది ఇంటి బాధ్యతలను అగ్ని { దేవుడు }  చూసుకోవాలనే  కోరికతో జరిపే  అగ్ని పూజ —- ఆహవనీయాగ్ని –  యజ్ఞం చేసేటప్పుడు ఆహుతులు (నైవేద్యాలు) అర్పించటం  కోసం సృష్టి చేయపడిన  అగ్ని —-- భూతాగ్ని (Bhutagni): పంచభూతాలలో వున్న శక్తి కూడా అగ్ని యొక్క రూపమే  అనబడింది .  ఈ భూతాగ్ని   నేలలోని, నీటిలోని , వాయువు లో వున్న , సారాన్ని ఆహారం లోకి ప్రవేశపెడుతుంది —--  —-ధాత్వాగ్ని (Dhatvagni) శరీరంలోని (రస, రక్త, మాంస, మేద, అస్థి, మజ్జా, శుక్ర అనే వాటిని చైతన్యంగా ఉంచే అగ్ని ——-జాతవేద అగ్ని – (Jātaveda):  అన్ని జీవుల పుట్టుకను, వాటిజీవన విధాన జ్ఞానాము  తెలిసినవాడు.------------- క్రవ్యాద అగ్ని (Kravyāda): అంత్యక్రియల సమయంలో మృతదేహాన్ని కాల్చే అగ్ని. ఈ రూపంలో   అగ్ని  శరీరాన్ని దహనం చేసి శరీరం నుండి  ఆత్మ విముక్తి కావటానికి  కారణమౌతాడు - ఇహ నేలలో కూడా అగ్ని వున్నది . అది కూడా శరీరాన్ని కుళ్లిమ్పచేసి ఆత్మ విముక్తికి కారణం ఔతుంది .----- కానీ శరీరం కుళ్ళటానికి ఆత్మ విముక్తి పొందటానికి కొంత సమయం పడుతున్నందువల్ల - అగ్ని చేతనే  శరీరాన్ని దహనం చేయాలని  హిందూ మతం నిర్ణయించింది.     — సప్తజిహ్వా అగ్ని  (Saptajihvi): ఏడు నాలుకలు ఒక్కసారి చూపించిన పాములాగా ఏడూ  రకాల అగ్ని కీలలను/ మంటలను ఒకేసారి చూపే అగ్ని పేరు సప్తజిహ్వాగ్ని  . —--  ఆ ఏడు రకాల మంటలకు  గల  పేర్లు: కాళీ,

{నల్లని పొగతో కూడిన అగ్నికీల } { నల్ల రంగుతో వెలువడే అగ్ని తనకు ఎదురు పడ్డ ప్రతి దాన్ని ఆమూలాగ్రం మింగి వేస్తుంది - ఇదే పని చేసే దేవత కాళీ దేవి ఐంది.ఆమె నాలిక అగ్ని కి చిహ్నం . కాళీ అనే అగ్నికి లేదా కాళీ దేవికి ఎదురు లేదు అని చెప్పటానికి అని అప్పుడప్పుడు ఆమె కాళ్ళ కింద శివుడు చూపబడతాడు . ఈ కాళీ దేవి క్రమంగా శివుని భార్య ఐంది } ——-ఇరాన్ మరియూ అమెరికా మధ్య జరుగుతున్న యుద్ధపు దృశ్యాలను చూపించే టీవీ లు " ఏ హెవీ బ్లాక్ స్మోక్ వజ్ నోటిసుడ్ ఆఫ్టర్ బాంబింగ్ " అని చెపుతాయి . దీని అర్థము ఆ నల్లని పొగకు కారణమైన అగ్ని ఇక దేనితోనూ అదుపు కానిది అని - దాని మార్గము లో వున్నదంతా నశించి తీరుతుందని భావించ బడిందని చెపుతున్నారని అర్థము . { కాళాగ్ని- {కాలాగ్ని కాదు } – అంటే నల్లగా అనిపించిన కాలము. కాళాగ్నివల్ల వున్నది నశించి పోయి కొత్తది ఐన వెలుగు వంటి కాలము మిగులుతుంది } ——- కరాలీ, {భయాన్ని కలిగించే అగ్ని కీల } — మనోజవ,{మనిషి యొక్క మనస్సు చెలించినట్లు అటూ ఇటూ అస్థిరంగా చెలించే అగ్ని కీల } ———- సులోహిత, { పూర్తి ఎర్రరంగు కల అగ్ని కీల } ——సుధూమ్రవర్ణ { పొగవంటి రంగు లో వున్న అగ్ని కీల} ——-స్ఫులింగిని, { నిప్పు రవ్వలు విదిల్చే అగ్ని కీల } ——-విశ్వరుచి {కేవలము వెలుగును మాత్రమే విరజిమ్మే అగ్ని కీల } ———- ద క్షిణాగ్ని (Dakṣiṇāgni): పితృదేవతలను (పూర్వీకులను) తలుచుకుంటూ చేసే పూజలలో ఉపయోగించే అగ్ని .

——- దావానలాగ్ని - అరణ్యాలను మింగి వేసే అగ్ని -

——- క్రోధాగ్ని - కోపము అనే మంట { ఇది ఏ శివుని మూడో కన్నుగా మారింది }

——- ప్రేమాగ్ని – ప్రేమ కూడా ఒక అగ్ని వంటిదే అని అది శరీరాన్ని దహించి వేస్తుందని . ఈ అగ్నితో వుడికితే అన్నం ఉడుకుతుంది{ పెళ్లి అవుతుంది } - లేదా మాడిన గిన్నె మిగులుతుంది { విరహం మిగులుతుంది } — ఋగ్వేదంలో అగ్నిపై వున్నా శ్లోకాల నుండి

అగ్నికి చెందిన పై వివారాలు తెలుస్తుంటాయి. . ——--- ఋగ్వేదంలోని ఇంకొన్ని శ్లోకాలు సోమా యజ్ఞము అనే క్రతువు గురించి చెపుతాయి . సోమా అనబడే చెట్టు మూలిక యొక్క రసము - అమృతం తో సమానమైనది అని భావిస్తూ దానిని తాగటం కోసం చేసేది సోమయజ్ఞము. —నా అభిప్రాయము — సోమా అమృతం తో సమాన మైనది అంటూ మానవులు దానిని తాగారు కానీ అమరులు కాలేదు. కాబట్టి - సోమ రసము అనేది తమకు విలువైనవి, శాశ్వత విలువలు కలిగినవి ఐన ఆలోచనలు ఇస్తుంది అని నమ్ముతూ ఆ పానీయం త్రాగటం కోసం చేసే యజ్ఞము సోమా యజ్ఞము కాగా - అప్పుడు తాగిన పానీయము సోమ పానీయం .

——--- పై చెప్పిన శ్లోకాలే కాక వివాహ సందర్భంగా చదవ వ లిసిన శ్లోకాలు కూడా ఋగ్వేదంలో ఉంటవి . వీటిని బట్టి వివాహ ము అనే వ్యవస్థను ఆర్యులే ముందుగా రూపొందించాబు అనుకుంటారు .

——--మనకు చిరపరిచితమైన పురుష సూక్తము ఋగ్వేదంలోని ఒక భాగాము అని - కాదు—- ఇది తరువాత కాలంలో వేదంలోని భాగంగా చేర్చ పడింది అనే వాదనలు వున్నాయి . ఈ పురుష సూక్తములోనే కుల విభజన కు చెందిన ప్రస్తాపనలు వున్నాయి . ఈ సృష్టికి మూలమైన వన్నీ పురుష రూపాలే అని పురుష సూక్తము ప్రతిపాదిస్తుంది . కాబట్టి సూర్యుడు చంద్రుడు వాయువు అగ్ని - విశ్వము అన్నీ పురుష రూపాలు అయినవి .

—-ఋగ్వేదంలో ఇంకా అనేక సూక్తములు వున్నాయి . అందులో నాసాదియసూక్త అనే సూక్తము అని వున్నది . ఇది సృష్టి ఎట్లా జరిగి ఉండవచ్చునో అనే దాన్ని గురించి ఎంతోప్రాగ్న్యా వంతంగా వివరిస్తుంది .

——-- ఋగ్వేదంలో సంవాదసూక్త అనే సూక్తము కూడా వున్నది .ఈ సంవాద సూక్తము లోని కొంత భాగానికి ఐకమత్య సూక్తము అని కూడా పేరు . ఇది మానవులందరూ

కలిసి వుండటము కలిసి ఆలోచించటం , కలిగిన ఆలోచనలను అందరూ పంచుకోవటం , ఒకరిని ఒకరు అర్ధం చేసుకోవటానికి గల ప్రాముఖ్యము /అవసరత గురించి ప్రస్తావిస్తుంది . అందువలన దీనికి ఐకమత్య సూక్తము అని పేరు . సంవాద సూక్తము అనబడే భాగములోని శ్లోకాలు . మనోరంజనం కోసం ఒకరితో ఒకరు మాట్లాడుకునే విధానాలను ప్రస్తావిస్తుంది . ఇందులో భాగంగా (Yama Yami samvada )యమా యామీ సంవాదము ప్రముఖమైనది . యామి అను ఆమె యమునికి చెల్లెలు .. యామి తనను పెండ్లి చేసుకోమని యమునితో సంవాదిస్తుంది . యముడు అది నైతికం కాదు అంటూ తిరస్కరిస్తాడు - ఇదొక సంవాదము .ఇది కాక ——- శర్మ -పాణీ సంవాదము అనే ఇంకో సంవాదము వుంది . శర్మ జ్ఞనాన్ని ఆధారం చేసుకొని మాట్లాడుతుంటే - పాణి ప్రత్యక్ష ప్రమాణాన్ని పట్టి మాట్లాడుతాడు .ఇప్పుడు చూస్తే శర్మ అనే మాటకు జ్ఞనాన్ని కలిగి మాట్లాడే వాడని అర్ధము - ఇది క్రమంగా బ్రాహ్మణులలో అర్చకత్వం చేసే వారికి బిరుదు గా మారింది ——- పురూరవుడు - ఊర్వశి ల సంవాదము మరొక సంవాదము . అట్లాగే అన్ని మతాలూ ఒక్కటే అని చెప్పే సంవాదము కూడా ఒకటి ఉంది . ఉండబట్టి అన్ని మతాలు ఒక్కటే అన్న ప్రజల భావనను హిందూ మతము ఖండించదు —- మండూక సంవాదము , పాచికల సంవాదము , కరుణతో వుండటము అనే విషయము మీద మరో సంవాదము ఉన్నాయి . ——- సంవాద సూక్తము సంస్కృత నాటకాలు రూపొందించటానికి ప్రేరణ ఇచ్చిందని అంటారు .

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి .

ఋగ్వేదం పై అవగాహన కోసం {4 అఫ్ 5} 08-04-26

———ఋగ్వేదానికి దాదాపు 30 వ్రాత ప్రతులున్నాయి. కాశ్మీర్ , గుజరాత్ , రాజస్థాన్ నుండి ఈ ప్రతులు లభ్యమైనవి . ఇందులోని కొన్ని ప్రతులు “శారదా “అనే లిపిలో వున్నాయి . సంస్కృత పదాలను కాశ్మీర్ మరియూ హిమాచల్ ప్రజలు ఉచ్చరించే విధానానికి తగ్గట్లు వచ్చిన లిపిని “శారదా “ లిపి అంటారు . కొన్ని ప్రతులు దేవనాగరి లిపిలోనూ , మరికొన్ని ప్రతులు దేవనాగరి– పరిష్ఠమాత్ర అన్న లిపిలో నూ లభ్యమైనాయి . లిపిలో గుణింతపు గుర్తులు ఉంటాయి . - దేవనాగరీ భాషలో ఈ గుణింతపు గుర్తులు అక్షరానికి

తలకట్టు రూపంలో ఉండగా ఈ దేవనాగరి– పరిష్ఠమాత్ర అనే లిపిలోఆ గుణింతపు గుర్తులు అక్షరానికి ముందు వైపున ఉంటాయి .------

—-- పైన దొరికిన 30 వ్రతపతులలో అతి ప్రాచీనమైనది 1464 A. D నాటిది కాగా. జెర్మనీ పండితుడు మక్సముల్లెర్ 1875-76 మధ్యసంస్కృతంలో అచ్చుపడిన ఋగ్వేద ప్రతిని చదివి వ్యాఖ్యా నించాడు . భారత దేశపు సంస్కృత పండితుడు శాయణుడు { మరణం 1387} నాలుగు వేదాలకూ వ్యాఖ్యలు రాసాడు . శాయణుడు విజయనగర సామ్రాజ్యం లో మంత్రిగా వుండే వాడు . ఈ శాయణుడు కన్నా ఎంతో ముందు , యాస్కా అనే సంస్కృత పండితుడు - నాలుగు వేదాలలో వాడిన మాటలకు కల నిజమైన మైన/ మూల అర్ధము ఏమిటో వివరిస్తూ ఒక నిఘంటువు లాంటిది తయారు చేసాడు . దాని పేరు yaska nirukta ము. ఈ నిరుక్తము వల్ల నే మనము వేదాలను అర్ధంకూడా చేసుకోగలుగుతున్నాం . —-----

—----పైన చెప్పిన 30 ప్రతులలో ని 9 ప్రతులలో ఋగ్వేదము ఎలా వున్నది అలా గా అన్నట్లు లిఖియింపబడి ఉంటుంది . ఒక 5 రాతప్రతులు ప్రతిపదార్ధం తో ఉంటాయి . ఇంకొక 13 వ్రాతప్రతులలో -ఋగ్వేదము మీద వెలువడిన ప్రాచీన వ్యాఖ్యలను తిరిగి మరిక సారి పొందు పరిచారు —----

—-- ఈ రాత ప్రతుల ఆధారంగా వేదంలో ఏమి చెప్పదలుచుకున్నారో అనే దానికి సమీపంగా వెళ్ళ గలిగారు. ఋగ్వేదము అంతా ఒక్కే చోట సంపూర్ణంగా సమగ్రంగా లభ్యం కాలేదు —------

—-- వేదాలకు ప్రామాణికమైన వ్రాత ప్రతులను సృష్టించిన వారు కాశ్మీర్ బ్రాహ్మణులు . వేదాలకు సంభందించిన వ్రాత ప్రతులు అతి ప్రాచీనము కాదు . అందులో పేర్కొన్న విషయాలు మాత్రమే 3 లేదా 4 వేల సంవత్సరాల నాటివి —---.

—-- 1866, నాటి కి భారత దేశములో వున్న బ్రిటిష్ ప్రభుత్వము , బొంబాయిలో ని Elphinstone కళాశాలలో పని చేస్తున్నgeorge buhler మరియూ పూణే డెక్కన్

కళాశాలలో పనిచేస్తున్న franz kielhorn అనే ఆచార్యుల కోరిక మేరకు - బొంబాయి చుట్టుపక్క ల దొరికే పురాతన భారతీయ రాత ప్రతులను సేకరించటం మొదలు పెట్టింది … భారత దేశము అంటే ఏమిటో పురాతన గ్రంథాలనుండి సప్రామాణికంగా తెలుసుకుందాము -అన్న ఆలోచనతో వేదాలు మరియూ ఇతర వ్రాత ప్రతుల సేకరణ మొదలు పెట్టారు . ఈ సందర్భంగానే వారు " ఈ బ్రాహ్మణుడు ఎవరు?" అనే ప్రశ్న వేసుకొని సమాధానాలు కూడా కనుగొన్నారు . "ఈ బ్రాహ్మణుడు ఎవరు?" అంటూ బ్రిటిష్ వారు తెలుసుకున్న కొన్ని విషయాలను ప్రస్తావిస్తూ నేను 10 వ్యాసాలను కూడా రాసాను . బొంబాయి ఒకప్పుడు నేరుగా బ్రిటన్ వారి పాల నలోవుంది . కాబట్టి ఈ సేకరణ జరిపింది బ్రిటిష్ వారు అయినారు . . బ్రిటిష్ వారు చూపిన ఈ ఆసక్తి వల్లనే వేదాలకు ప్రపంచ గుర్తింపు దొరికింది . దానిలో ఏమున్నదో ప్రపంచము తెలుసుకున్నది.

——-వేదకాలము నాటి సంస్కృతి , అందులో బ్రాహ్మణులూ అనుసరించిన సంస్కృతీ - ఆసియా దేశాలన్నింటినీ ప్రభావితం చేసింది. అనేక ఆసియా దేశపు పరిస్థితులు వేదాల ప్రభావానికి లోనయినాయి .ఋగ్వేదము ఆసియా దేశాల లోని పౌర నాగరికతకు మూల బీజాలు వేసింది .- ఆర్యులు రష్యా వైపునుండి భారత భూభాగానికి సంచారము చేస్తూ వచ్చి - భారత దేశంలో స్థిరపడినపుడు వేదాలను రూపొందించారు . ఇందువలన వేదాలయొక్క మూలము రష్యాలో వున్నది అనే వాదన రష్యాలోని కొందరు చేస్తారు . సందర్భం వచ్చింది కబట్టి వేదాల దృష్ట్యా భారత్ కు రష్యా కు కల మైత్రిని ప్రస్తావిస్తూ కొన్ని వివరాలు పోస్ట్ చేస్తాను . ——- రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి

ఋ గ్వేదం పై అవగాహన {5 అఫ్ 6} —-09-04-26

—- ఇంతకు మునుపు భాగంలో వేదాల దృష్ట్యా భారత్ కు రష్యా కు కల సంభంద భాంధావ్యాలను పోస్ట్ చేస్తాను అని చెప్పాను, ఇప్పుడు ఆ వివరాలు క్లుప్తంగా .

—- "ఓల్గా నుండి  గంగకు"  అని - రాహుల్ సంస్కృత్యాయన్ రాసిన ఓ కాల్పనిక పుస్తకం వున్నది . దాని ప్రకారం  వోల్గా నది తీరంలో 6000 BCE నాటికి వున్నవారు భారత దేశపు గంగానదీ  తీరంలో కి వలసలు వచ్చారని - వారే భారతీయ ఆర్యులకు మూల పురుషులు ఐనారని అని ఆ  పుస్తకము ప్రతిపాది స్తుంది . దీన్ని రష్యన్లు నమ్ముతారు .ఈ పుస్తకాన్ని బట్టి  6000 BCE నాటికి వోల్గా నది తీరంలో వున్నవారు కాల క్రమేణా భారతీయ ఆర్యులు అయినారు అనే కదా ?  పురాతన రష్యను ఆర్యులు  ఓల్గా నదిపై వెలిబుచ్చిన భావాలనే  భారతీయ ఆర్యులు  తిరిగి గంగ పై వెలిబుచ్చాబు అనే వాదము రష్యా వారి వైపునుండి  వున్నది -  —- భారతీయులు గంగ ను తమ తల్లిగా భావించి ప్రకటించిన  భావాలనే రష్యన్లు -  ఓల్గా పట్ల ప్రకటించారు  అనే మరొక వాదనవున్నది . దీనిని  పాశ్చాత్య దేశపు పండితులు సమర్థిసారు . —--  రష్యావారు - భారతీయ ఆర్యులతో ప్రేరేపితులై వోల్గా పట్ల తమకు కల  భావాలను ఏర్పరుచు కున్నారా? లేదా ? అనే విషయము ఇప్పటికీ చెర్చలలో  వుంది . ఏది ఏమయినా ఆర్యులు విస్తారంగా సంచరించారని - జ్ఞనాన్ని పోగుచేసుకొని - దానిని వేదాల రూపకంగా భద్ర పరుచున్నారు అని  తెలుతుంది  .

—-  మనము "గంగమ్మ తల్లి"  అన్నట్లు రష్యా వారు ఓల్గా నదిని Volga-matushka "ఓల్గాతల్లి" అంటారు .

—- మనము నది అని పిలిచే దానిని రష్యన్లు reka రేక అని పిలుస్తారు . రేక అనేమాట స్త్రీలింగము . భారత దేశములోని నదులనీ  స్త్రీ రూపాలు అయినట్లు , రష్యాలో వున్న నదులన్నీ స్త్రీ  రూపాలు .  నదులు తమ సారము అనే  క్షీరంతో జీవులకు ఆహారము  ఇస్తాయి కాబట్టి నదులు తల్లులు - లేదా స్త్రీ రూపాలు  అయ్యాయి .

—- ఇంకా చర్చల లోనే వున్న . విషయము  ప్రకారము  భారత దేశపు పురాతన కాలపు నాటిఆర్యులు  తాము పెంచే ఆవుల మందల  పోషణార్థం Eurasian Steppe, అనగా యురేషియా పచ్చిక మైదానాల లో సంచరిస్తూ , అందులో భాగంగా  ఈనాటి రష్యాకు చెందిన  పచ్చిక మైదానాల వైపు పోయారు . వీరి డిఎన్ఏ  ఐన  haplogroup R1a. ఈనాటికీ  రష్యన్ల లో ని కొందరిలో కనపడుతుంది. —-    రష్యన్లు Indo-Iranian/Steppe pastoralist లు .  అంటే వ్యవసాయ భూములలో కరువు

పరిస్థితులు నెలకొన్న పుడు- తమ పశువుల కోసం పచ్చిక మైదానాలను అన్వేషిస్తూ తిరిగిన వారు. అట్లాఆవుల మందల పోషణ అనే కారణం మీద ఈ రొండు జాతుల మధ్య కలయిక జరిగింది. అందువల్ల రష్యన్లలో భారతీయ జాతుల యొక్క మూలాలు భారతీయులలో రష్యన్ జాతుల యొక్క మూలాలు కనపడతాయి .

——-ప్రాచీన భారతీయుల డిఎన్ఏ కలిగిన రష్యన్లు రష్యాలోని మాస్కో Moscow St. Petersburg, అనే చోట్ల ఇప్పటికీ అధికంగా వున్నారు . ——- రష్యా వారి డిఎన్ఏ ను కలిగిన భారతీయులు North లేదా North-West India లో కనపడతారు .

——--- ఏ దేశము లోనైనా సరే, తమ దేశమే ప్రపంచములో ని గొప్ప దేశము అని చూపించ దలిచిన వ్యక్తులు వుంటారు . వీరు- తమ దేశానికి ఎంతో పురాతన మైన జ్ఞ్యాన/ మేధా సంపద వున్నదని చెప్పటానికి / నిరూపించటానికి కృషి చేస్తూ వుంటారు . ఇదే కారణంతో , భారత దేశము వేదాల రూపంలో ప్రపంచం మొత్తానికి జ్ఞనాన్ని అందించిందని చెప్పటానికి మనవారు కృషి చేస్తూ వుంటారు . వేదాలు ప్రపంచం మొత్తానికి జ్ఞనాన్ని పంచింది అన్న దానికి కి రష్యన్లు కూడా అంగీకరిస్తారు . కానీ వేదాల పుట్టుటకు భారతీయులు కాదు , తమ పూర్వికులు అన్నట్లు చెపుతారు —- రష్యను మేధావులలో లో కొందరు ఋగ్వేదం లోని ఒక మంత్రాన్ని ఉటంకిస్తూ - ఆ మంత్రము లో పేర్కొన్న ప్రదేశము రష్యా లోని ప్రాంతమే అని - చెప్పారు. అంటే వేదాలలోని జ్ఞ్యనము తమ ప్రాంతానిది మరియూ తమ పూర్వికులదీ అన్నట్లు చెప్పారు .

.

———--- రష్యాలో సాల్విక్ లు అనే ప్రజలు వుంటారు . రష్యా జనాభాలో వీరు 80% .

ఇందులో ని కొందరు తమ పూర్వికులు ఇండియా యొక్క వేదాలతో నేరుగా పరిచయం కలిగి ఉండేవారనే { అంటే వేదాన్ని వల్లెవేసిన వారు } అనే విశ్వాసాన్ని ఇప్పటికీ కలిగి వుంటారు .

——--- - ఇంకొందరు రష్యన్లు తమ మూలాలు ఇండియాలో ఉన్నాయని , రష్యా యొక్క పొలిటికల్ ఐడియాలజీ కి వేదాలే మూలము అని- భావిస్తారు . కమ్యూనిజం యొక్క కీర్తిని పూర్తిగా మర్క్స్ కి మరియూ కి లెనిన్ కి అంటగట్టటానికి ఇష్టపడని వారు ఇట్లా చెప్పుకుంటారు అని కూడా అనుకోవచ్చు .

——--- కొందబు రష్యన్ల ఉద్దేశ్యము ప్రకారము వేదానికి కమ్యూనిజానికి కూడా పోలికలున్నాయి . ఆ పోలిక ఏమిటంటే - వేదాలు వర్ణ వ్యవస్థను ఏర్పరిచి అవి ఒకదానికి ఒకటి సహకరించుకుంటూ ప్రగతి సాధించుకోవాలని చెబుతాయి . వర్ణ వ్యవస్థ అనేది "ఎవరు ఏ పని చేయగలరో గుర్తించి వారికి ఆ పని అప్పగించటం" అనే ఉద్దేశ్యంతో మొదలయింది . ఇహ communism కూడా కార్మిక కర్షక శ్రామిక అనే వర్గాలను ఏర్పరిచి , ప్రతి వ్యక్తీ తాను ఏపని చేయగల మని గుర్తించాడో - ఆపని చేయగల వర్గపు ప్రజలుగా గా విడిపోయి- ఇతరులతో సహకరించుకోవటం ద్వారా ప్రగతి సాధించుకోవాలని చెబుతుంది .

—- *isavasyam* (everything belongs to God) ప్రతిదీ దేమునికి చెందినదే అనే భావము, ఎవరూ కూడా అంటే జంతుజాలాన్ని కూడా కలుపుకొని - ఆకలితో ఉండరాదు అన్న వేదాలలోని సారమే- కమ్యూనిజం అనే రూపం తీసుకుందని రష్యాలో ని మరి కొందరు భావిస్తారు .

——---ఇహ రష్యా "russia "అన్న పేరుకు *rushi* అన్న మాట నే మూలము అనే ఆలోచనకల వారు కూడా రష్యాలో వుంటారు .

—--- రష్యాలో ని "సాల్విక్ " లు తమ పూర్వికులు ఇండియా యొక్క వేదాలతో నేరుగా పరిచయం కలిగి ఉండేవారనే విశ్వాసాన్ని కలిగి వుంటారు . కాబట్టి భారతీయ ఆర్యులు సృష్టించిన వేదాలలో రష్యన్ ల విజ్ఞ్యానము కూడా ఉందని - కాబట్టి రష్యన్లు —- భారతీయుల యొక్క వేదాలను గౌరవించి అనుసరించాలని - అట్లా అనుసరించటం ద్వారా - రష్యన్లు తమ పూర్వీకులైన సాల్విక్ లను వారి విజ్ఞనాన్ని తిరిగి ఆదరించినట్లవుతుంది అని ప్రతిపాదించారు .

——-- పై ప్రతి పాదనను నమ్మి , వేదాలను ఆదరించాలి అనుకున్న రష్యన్ సాల్విక్ లు Slavic Neopaganism లేదా రొండోవేరీ అనే ఉద్యమాన్ని సృష్టించ్చారు . ఈ ఉద్యమ లక్షం - ఇప్పుడు రష్యాలో వున్నా క్రిస్టియానిటీని తిరస్కరిస్తూ - క్రిస్టియానిటీ రష్యాలో కి రావటానికన్నా ముందు అక్కడ ఏ మతం ఉందొ ఆ మతాన్ని తిరిగి రష్యాలో ఆచరణలోకి తెచ్చుకోవాలని చెబుతుంది .

—-- రొండోవేరీ అనే ఉద్యమం - రష్యన్లు భారతీయ వేదాలకు అత్యంత గౌరము ఇవ్వాలని - వేదాలు అనేవి భారతీయులు మరియూ రష్యన్ల యొక్క సమిష్టి విజ్ఞ్యానము అని - భారతీయులు మాత్రమే వాటిని భద్ర పరుచుకున్నారు కాబట్టి రష్యా వేదాలను ఆదరించి ఆచరించవలెనని చెపుతుంది .

—రచన సేకరాణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి

## 10.తాళింపు  వారి తో పెళ్లి .    **03-04-26**

అనేక మైన విచిత్రపు ఇంటిపేర్లు ఉంటాయి . గంజి వారు , నేతి వారు , పప్పు వారుఅని . వీరు వున్నట్లుగా తాళింపు  వారు కూడా ఉంటారని - వాళ్ళ అమ్మాయిని మా అబ్బయ్యాకి చేసుకున్నపుడు కానీ మాకు తెలియ రాలేదు .  మా వియ్యంకుడి  అసలు ఇంటిపేరు ఏమిటో ఎవ్వరికీ  తెలీదు . తాళింపు  వారు అంటేనే వూళ్ళో తెలుస్తుంది .

పెళ్లి తంతు పూర్తి అయినాక మా వియ్యకుండు చంద్రయ్య గారు వచ్చి
“బావగారూ  ఎట్లా వుంది మన తాళింపు  ? అని అడిగాడు . పెళ్లి ఘనంగా చేసానా లేదా?  అని అయన అడుగుతున్నాడని ఆ సందర్భాన్ని బట్టి మాకు  అర్థం ఐంది . తాళింపు  అనేది అయన కు   ఊత పదంగా పుట్టినందువల్ల జనం వారికి తాళింపు  వారు అనే ఇంటి పేరును అవార్డు చేసి  వున్నారని  నేను ఊహించాను .

తాళింపు వారు , వారి అమ్మాయిని మాకు ఇచ్చినాక కూడా,  తమ అమ్మాయిని మా ఇంటి కాపురానికి పంపటం లేదు . ఆ విషయము  మీద అనేక చ ర్చలు ఉప చర్చలు జరిగాయి . ఏ ఫలితమూ కానరాలేదు . అందుకని నేను ఇవాళ వారింటికి వచ్చి “ అమ్మాయి కాపురానికి రాకపోతే అబ్బాయి ఆస్ట్రేలియా వెళ్లి అక్కడ సెటిల్ అవుతాను అంటున్నాడు . డివోర్స్ అడగమని కూడా అన్నాడు “ అని చెప్పాను.       నేను చెప్పింది విని అయన డీలా పడతాడన్నా  అంచనా తో  “ ఎలావుందీ మా తాళింపు  ?” అని కూడా అడిగాను  .

ఇందు విషయమై అయన ఇంతకు ముందే ఎంతో ఆలోచించుకున్న వాడల్లే  వుంది . అందుక నీ   ఎంతో నిబ్బరంగా “ ఎప్పుడు ఒకే రకంగా తాళింపు పడాలని  ఏమున్నదండి ?. మనకు చరిత్రను తిరగరాసే ఛాన్స్ వచ్చింది.  ఆడపిల్ల కాపురానికి వచ్చినట్లు మీ అబ్బాయే సారె బూరె తో కాపురానికి వస్తాడు . కోడలు అత్తా మామల ఇంటికి  సేవచేసినట్లు మీ వాడు మా అల్లుడై వచ్చి  మా ఇంటి సేవ చేస్తాడు.  .ఇహ  మా అబ్బాయి ని కూడా ఇలాగే వాడి అత్తగారింటికి పంపుతాము  . అదే ఇది - ఇదే అది - అన్నట్లు ఆడపిల్లల బదులు మొగపిల్లలు అత్తవారింటికి పోతారు .సరిగ్గా చేయటము అంటే   ఇలాగే   చేయాలి అని  భావి తరాలకు మార్గనిర్దేశం చేసే ఈ సువర్ణ అవకాశము మనకొచ్చింది .మనము దానిని  వదులుకోవద్దు . . కాబట్టి మా అమ్మాయి కాపురానికి రాదు .మీవాడే కాపురానికి రావాలి”
“ మీకు అయ్యాయి లేడు  . అమ్మాయి మాత్రమే వున్నది . మాకు అమ్మాయి లేదు ఒక్క అబ్బాయే వున్నాడు  .మరి  ఇప్పుడెట్లా ??” అని నేను బిక్క మొఖంతో అడిగాను .
“ ఒక్క అబ్బాయి మాత్రమే ఉండే సంభందం కోసము మేము మొదటినుండీ వెతుక్కుంటున్నాము అనితెలిసినాక కూడా -  అందుకు కారణం ఏమిటి అని మీరు అనుమాన

పడకుండా పెళ్ళికి ఒప్పుకోవటమే మీకు పడ్డ తాళింపు . మాకు ఒకే ఒక్క అమ్మాయి మాత్రమే పుట్టేట్లు ఆ దేముడు ఓ తాళింపు వేసాడు కాబట్టి ఇక మనమేమి చేస్తాము . అందుకని ఇహ మీ ఇష్టం , మీ అబ్బాయి ఇష్టం "

పప్పు ఉడికింది అనుకున్నపుడు కదా తాళింపు వేస్తాము . అయన పప్పు ఉడికింది కాబట్టి - ఇహ పీక్కో వాల్సింది మేమె కాబట్టి- అయన కు తో చిన రీతిలో మా వాడి పెళ్ళికి ఓ తాళింపు పెట్టాడు .

చివరికి తాళింపు వారి తో వియ్యం ముడి కంది పప్పుకు తాళింపు వేసినట్లు అన్నట్లు అంతా ముగిసింది .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ




On 31-03-26 my son v s sree kanth joined l and t company

అంతేనా అంటే ?
ఈ రోజున మొగపిల్లవాడు కల ఎవరైనా సరే -పెళ్లి సంభందం కోసం వెళ్లి ఎంతో ఆశతో " మా వాడి ప్యాకేజీ ఇరవై లక్షలండి " అనగానే " అంతేనా ? ఆ కాస్తతో ఎట్లా బ్రతుకుతారు " అని అమ్మాయి తరుఫు వారు అంటారు .

ప్రతి దానితో ప్రభావితం అవుతూ వుండే సాఫ్ట్ వేర్ రంగంలో ఉద్యోగాల సృష్టి జరగటమే గొప్ప . ఆ గొప్ప వాటి కోసం కోట్ల మంది పోటీ పడగా మనవాడు అందులో ఒకటి దొరికించుకోవటం ఇంకొంతగొప్ప . ఇరవై లక్షల ప్యాకేజీ - అనగానే అంతేనా అని చప్పరించించిన వారు తెలుసుకోలేనిది ఏమిటి అంటే - ఆ ప్యాకేజీ ఇచ్చినవాడు - ఇన్ని కోట్ల ఆదాయం వున్నా మన కంపనీకి ఈ ప్యాకేజీ అంటే ఎంత ? అని చప్పరించ డు . ఇచ్చిన ప్రతి పైసాకి లెక్క చూసుకుని మనవాడి రక్తం పిండేస్తాడు .
ఇరవైలక్షల పాకేజీ అంటే అంతేనా అని చప్పరించేసిన వారికిడబ్బు అంటే వారికి లెక్క లేక పోవచ్చు కానీ – వారు తెలుసుకో దలుచుకోనిది ఏమిటంటే - అంత డబ్బు ఒక్క సారిగా కంట చూడాలంటె - మనవాడు సంవత్సరం పాటు చెట్టుకింద కూచుని అక్కడే నిద్రపోయి - వారి వీరి ఇండ్లలో అడుక్కుతిని - నడుచుకుంటూ ఆఫీసుకు వెడితే గానీ ఆ డబ్బుని కాళ్ళ చూడలేడు . అట్లా చేసైనా సరే ఓ అమ్మాయిని పెళ్లాడదామని చూస్తే వాడికి పిల్లనే ఇవ్వక పోయిరి . సఫాయి వాలాలు కూడా ఓ భార్యను సంపాదించుకుంటున్నారు . సాఫ్ట్ వేరు వాడికే భార్య దొరకటం లేదు .

మా అబ్బాయికి పెళ్లి ఐంది - మనుమడు పుట్టాడు - అందువల్ల ఇది నా గురించి కాదు . మంది గురించే . అనేక ఓడపోతల తరువాత ఎల్ అండ్ టీ కంపెనీ వారు మా అబ్బాయిని సాఫ్ట్ వేర్ ప్రోగ్రమింగ్ కోసం అని జాబ్ లోకి తీసుకున్నారు. ఈనాడు అనగా 31-03-26న మా పిల్లవాడు ఆ జాబ్ లో చేరాడు. ఈజాబ్ ఉత్తినే రాలేదు . అనేక మంది మా వాడిని వడబోసి చివరికి ఒకే అన్నారు - ఆ ప్రాసెస్ చూసి ఇది రాసాను . ఇదేమీ తెలియని లేదా చక్కని ప్యాకేజీ తో సాఫ్ట్ వేర్ జాబ్ లభించటం లో వున్నా కష్టం పట్ల గుడ్డి కన్ను వేసే అమ్మాయిల తల్లి తండ్రులనుండి సంభందాలు రాకపోవటమే మంచిది **15531 viewed this post in fb**

## 9.పొరపాటుకు పొరపాటు ఎదురు పడ్డది **31-03-26**

"మై లార్డ్ ఆమె తన చేతులో వున్నా గరిటెతో నా తల పగుల కొట్టింది . ఏడూ కుట్లు పడి ఇరవైవేల మెడికల్ బిల్లు చేతికొచ్చింది."

"ఏమమ్మా నువ్వు అట్లా ఎట్లా కొట్టావు"

" ఎదో అలవాటులో పొరపాటైందని తమరు గమనించాలి "

"ఏమి అలవాటు ఏమి పొరపాటు ?"

" మా ఆయన టీ గానీ కాఫీ గానీ తాగుతూ టీవీలో మునిగిపోయి "ఏమే ఇది చల్లారి పోయింది" అని కేక వేసినపుడు నాకు హద్దులెరుగని కోపం రావటమూ దానితో అయన తలపై ఒక్కటేయటమూ నాకు అలవాటు"

"సరే నీ అలవాటు ఏమిటో చెప్పావు . ఇందులోనీ పొరపాటు ఎక్కడ ?"
"ఎక్కడా ? అంటే. ఆయన అంటే ఈ తల పగిలిన ఆయన నా ఆడబడుచు మొగుడు .అట్లాగా నాకు అన్నగారు . అయన కూడా టీ తాగుతూ టీవీ చూస్తూ " "ఏమే ఇది చల్లారి పోయింది" అని కేక వేసాడు .
నేను ఆ కేక ఆనవాలుగా, ఆ వేసింది మా ఆయనే అని నా మతి పొరపాటు పడింది "

మీ లార్డు ఇట్లా అనుకున్నాడు "విచారణ చేసినపుడు పూరాగా విచారణ చేసి న్యాయం చెప్పాలే " అని. అందుకని " ఏమయ్యా మహానుభావా పరాయి వారి భార్యను" ఏమే" అని ఎట్లా పిలుస్తావు. నువ్వు చేసిన అగౌరవ సంభోదనకు గానూ తగిన దెబ్బ పడింది అని ఎందుకు అనుకోవు ?"

"ఎట్లా అనుకుంటాను ? నేను టీవీ ధ్యాసలో పడి ఏదో అలవాటులో పొరపాటుగా "ఏమే" అన్నాను"

" అవునండి అవును . మా అన్నగారు ఏదో అలవాటులో పొరపాటుగా అట్లా అన్నాడని నాకు తెలుసు . దాన్ని గురించి అయితే నేను వారిని కొట్టలేదు"
" సరే నయ్యా నీ పొరపాటుకు ఆమె పొరపాటు ఎదురు పడ్డది కాబట్టి ఇందులో కేసేమీ లేదు . కేసు కొట్టి పారా వేసాను"
వారణాసి ఉమా శ్రీ రామకృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ

8.కొబ్బరికాయ 29-03-26

బ్రాడ్ గా చెప్పుకుంటే శాశ్వతం ఐన దాని మధ్య అశాశ్వత మైన వారు మానవులు . మానవుల కు వున్న పంచ భూతాలు శాశ్వతమైనవి . కావా ?
అవి శాశ్వతాలు కాబట్టే ఇన్నికోట్ల మంది పుడుతున్నారు . పెరుగుతున్నారు .అంతరించి పోతూ వున్నారు . శాశ్వత మైన పంచ భూతాల ఆధారంగా మనుగడ సాగించే మనిషి అశాశ్వితం ఎట్లా అవుతున్నాడు . ఇతఁడు శాశ్వతం కాకుండా అడ్డు పడుతున్నది ఎవరు ?

పై విషయాన్ని అర్థం చేసుకోవటానికి కొబ్బరికాయ ఒక తేలిక పాటి ఉదాహరణ .
కొబ్బరి పిందె ఎదుగుతూ వున్నపుడు దాని లోపల కొబ్బరి పీచు . దానిలోపల కొబ్బరి టెంకె , పెరుగుతూ వున్నాయి . ఇవి శాశ్వతం గా - కనీసం కొబ్బరిని మించి శాశ్వతంగా ఉండటం కోసం పెరుగుతున్నాయి. ఈ శాశ్వతం ఐన వాటి మధ్య కొబ్బరి - కొబ్బరి నీరు కూడా పెరుగుతున్నాయి . ఇవి అశాశ్వతాలు . కొబ్బరి కాయను కొన్ని ఏండ్ల పాటు అట్లాగే వుంచుతే

- కొబ్బరి పీచు అట్లాగే ఉంటుంది కొబ్బరి టెంకె కూడా అట్లాగే ఉంటుంది . ఇందులోని నీరు మాత్రం ఇగిరి పోతుంది . కొబ్బరి కుళ్ళి పోతుంది . అట్లా కొబ్బరి కాయ అనే శాశ్వత మైన దానిలో కొబ్బరి అనే అశాశ్వత పదార్ధము వుంది . ఈ అశాశ్వతాన్ని శాశ్వతం కానివ్వకుండా అడ్డు పడుతున్నది ఎవరు ? అతడు అనుకుంటే దేముడు . ఆమె అనుకుంటే ప్రకృతి సెక్తి. ఈ వేదాంతాన్ని మరల మరల గుర్తు చేసుకోవటం కోసమనే మనము దేముని కి కొబారికాయ కొడతాము .

మరణం తధ్యం అన్న సిద్ధాంతం అందరూ మాట్లాడతారు . కానీ దాన్ని తప్పించుకునే ఆలోచన అందరూ చేస్తారు . అంటే శాశ్వతం తో పాటు సాధ్యమైనంత శాశ్వతం గా ఉండాలన్న ఆలోచన మానవులందరి లోనూ ఉంటుంది .

శాశ్వతం లోనుండి వచ్చినదానిని ఎందుకని శాశ్వతం చేయలేము ? దీనికి మార్గము లేదా అని హిందూ మతము ఆలోచిస్తుంది .అసలు హిందూ మతము ఇందుకోసమే పుట్టింది అనవచ్చు . మానవులు శాశ్వతత్వము సాధించటానికి అని మార్గము ఎదో వుండే ఉంటుంది– కానీ అనేక లక్షల తరాల ఆలోచనల తరువాత ఆ మార్గము కనపడ వచ్చును. ఈ ఆశ కూడా మానవులకు వున్నది .
ఎన్ని తారలైనా గానీ అశాశ్వతాన్ని శాశ్వతం చేసే మార్గాన్ని కనుగొనాలని సంకల్పం తీసుకున్న జనులు కొందరు వున్నారు .

ముందుగా చూసుకుంటే బ్రహ్మము అనేదే శాశ్వత మైనది . ఈ బ్రహ్మము ఎట్లాగా శాశ్వతమైందో కనుగొని - దానికి సమీపంగా/ ఆ లక్షణాల వైపు మనుష్యులను తీసుకు వెళ్లి మనస్యులను కూడా శాశ్వతం చేయాలనే సంకల్పం తీసుకున్న జనులు బ్రాహ్మణులూ అయ్యారు . ఎట్లా అయ్యేరో చూద్దాము

బ్రహ్మము అంటే శాశ్వతత్వం కోసం అనుక్షణమూ మార్పుకు లోను అవుతూ వుండే ది . కానీ ఈ బ్రహ్మము - నిరంతరమైన మార్పును తన శాశ్వతత్వం కోసం వాడుకుంటూ - మానవులను ఆశాస్వితులను చేయటానికి వినియోగిస్తున్నాడు. ఈ అశాస్వితంలో కూడా ప్రతి జీవికి ఎదో ఒక జ్ఞనాన్ని, ఆనందాన్ని , మనుగడకు గల కారణాన్ని ప్రసాదించేది కూడా బ్రహ్మమే .ఈ బ్రహ్మము మీద చింతనకు దిగితే.తెలుసుకొనటానికి అనేక లక్షల జీవిత కాలములు కూడా చాలవు .అంతకాలం పాటు జీవితాలను వెచ్చించి బ్రహ్మము అనే దానిని గురించి తెలుసుకోవటానికి పూనుకున్న వారే బ్రాహ్మణులూ . బ్రాహ్మణా అన్న పదము బ్రహ ప్లస్ మన్ {మాన్ } అన్న పదాల పాదాల కలయిక.

పైన చెప్పిన బ్రహ అనే మాటకు మన్ {మాన్ } అనే మాట ఎట్లా జత కలిసింది ?

సంస్కృత భాషకు ముందు కూడా వేరే భాష వున్నది . దానిని Proto-Indo-European భాష అంటారు . ఈ భాషలోనుండి అనేక భాషలు ఉత్పన్నం కాగా -Proto-Indo-European భాషను సంస్కరించుకుని సంస్కృతం వచ్చింది . Proto-Indo-European భాష నుండి MAN { మొగ వ్యక్తి } అనే మాట ఇగిలీషు లోకి ప్రవేశించింది . ఇదే MAN అనేమాట "మన్" { మొగ వ్యక్తి } అనే పదంగా , సంస్కృతము లోకి ప్రవేశించింది .

బ్రహ్మాన్ అనే మాట బ్రహ +మన్ అనే పదాల కలయిక . .బ్రహ ప్లస్ మన్ అనే మాటలు కలిసి బ్రాహ్మణ అన్నారని చెప్పినాక - అది నిజమా? అని ఎవరైనా సెంకించ వచ్చు .ఇలాంటి మాటలు NOMINA ACTIONS అంటే ప్రజలు అవలంభించిన విధానాలని బట్టి ఏర్పడతాయి లేదా ఉత్పన్నమౌతాయి . .

ఎందుకోనందుకు తెలుసుకుంటే మంచిది అని చెపుతున్నాను . జర్మన్ భాషలో భృగుమన్ అనే మాట వున్నది . దీనిలో భృగు అంటే బ్రిడ్జి అని మన్ మనిషి అని అర్ధము . అంటే బ్రిడ్జి వద్ద నివసించే మనిషి అని అర్ధము . ఈ ఉదాహరణ ఆధారంగా బ్రహ్మాన్ అనే మాట ఏర్పడటాన్ని అర్ధం చేసుకో వచ్చు అనుకుంటాను .

తమకు వున్నవి అన్నీ శాశ్వతం ఉండాలన్నది మానవుల కోర్కె కాబట్టి { ప్రాణాలే కాదు దొరికిన ఆహారాము, ఆనందము సంపద సౌఖ్యం ఆరోగ్యం వంటివి అన్నీ } ఈ బ్రహ్మాం/ లేదా శాశ్వతమైంది శాశ్వతంగా ఎట్లా ఉంటుంటున్నదో తెలుసుకోవటం కోసం బయలు దేరిన బ్రాహ్మణ లను - తమకు ముందు నిలుపుకోని వారిని అనుసరించాలని ఆనాటి పౌరసమాజం నిర్ణయించింది . అటు తరువాత బ్రాహ్మలు ఇచ్చిన ఆలోచనలతో - వారి వెంట కదలటం అలవాటు చేసుకుంది . ఇట్లా బ్రాహ్మలు అగ్ర స్తానం లోనికి వచ్చారు .

మరి బ్రాహ్మణులు- మానవులకు శాశ్వతమైంది ఏదీ కనిపెట్టలేదా ? కని పెట్టారు. అది అగ్ని. అగ్ని అన్నది ఇక్కడ వున్నది అక్కడ లేదు అనే సందేహమే లేదు . పిడుగు రూపంలో ఆకాశంలో వున్నది . బడాబాలానాం రూపంలో సముద్రంలో వున్నది . అందువలన అగ్ని ఎల్లెడలా నిండియున్న- ఎప్పుడూ మార్పు చెందని దేమునికి సరి సమానమైనది ఐంది . అప్పుడు బ్రాహ్మలు - భగవంతునికి సమీపంలోకి వెళ్ళటానికి అగ్ని ఒక సాధనమని భావన చేశారు . ఇక్కడనుండి అగ్ని ఆరాధన .

భగవంతుడు అంటే మరణము లేని వాడు కనుక - మనుషులకు కూడా మరణము లేకుండా చేయాలంటే - దేమునితో సమానమైన పదార్ధము ఎదో అవసరము అని తోచినాక బ్రాహ్మణులు సోమా అనే మూలికా రసాన్ని - లేదా మందు/ ఔషధము అనేదానిని తయారు చేసుకున్నారు . రోగము కోసము అని మనము మింగే ముందు అనేది శాశ్వతత్వము కలిగినది .ఇప్పటికి లక్ష తరాల కిందనుండి ఔషధం అనేది వుంది . ఇకముందూ ఉంటుంది . ఆయుర్వేదము బ్రాహ్మణుల సృష్టి ఏ కాబట్టి - వారు అశాశ్వితమైన మనుషులను - శాశ్వతత్వం దిశగా చాలా దూరం నైపించుకుని వెళ్లి నట్లే .ఎప్పటి కైనా చివరి అంచులు కనుగొంటారేమో కూడా .

రచన సేకరణ విశ్లేషణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి .

7. బళ్ళో బెల్లు    మొదటిగా 4-1-20న తిరిగి 26-3-26 న

బులెట్ గురించి తెలిసే ఉంటుంది . తుపాకీలోకి ఎక్కించి కాలుస్తారు .అది .

సినిమాల్లో చూసేవుంటారు . గుండుపోయి మనిషికి తగులుతుంది . ఈలోపుగానే - టుపుక్కు మని చిన్న గొట్టం నేలమీద పడుతుంది . పోలీసులు దాన్ని పట్టుకొని ఎన్నో పరిశోధనలు చేస్తారు .
మనిషికి తగిలేదాన్ని  ప్రొజెక్టయిల్ అని - కింద పడే దాన్ని కేసింగ్ అని అంటారు .
ఈ కేసింగును - సాధారణంగా ఇత్తడి తో చేస్తారు .గుండుని వేగంగాను - భద్రంగా ను తుపాకీ గొట్టం లోనుంచి - బయటికి తేవటమే కేసింగ్ యొక్క  పని .
ఇప్పటికి ఎన్నో యుద్ధాలు జరిగాయి . అందులో ఎన్నో కోట్ల లక్షల బుల్లెట్లు పేలాయి .

మరి కాలిన బుల్లెట్ కెసింగులన్నీ ఏమయినట్లు ? కాల్చిన  సైనికుడే వాటిని  ఏరుకొని జేబులో వేసుకున్నాడనుకోలేం . ఎందుకంటే అది అతనికి సాధ్యం కాదు . కానీ  యుద్ధమంతా ముగిసినాక జనజీవనం మామూలు అయినాక పొలాల్లోనూ . పార్కులలోనూ , దెబ్బతిన్న, కూలిపోయిన బిల్డింగ్స్ లోనూ ఇలా  .. ఎక్కడ పడితే అక్కడ,  జనానికి ఈ ఇత్తడి బులెట్ కేసింగ్లు దొరుకు తాయి.అప్పుడు కొందరు జనం వాటిని గుర్తుకోసం దాచుకుంటారు . ఇంకొందరు వాటిని పోలీసులకు అప్పగిస్తారు .

మీకు కానీ  బులెట్ కేసింగ్లు - ఏవన్నా  పొలంలో  కనపడితే వెంటనే చిచికి పోసుకుంటారు. అనుమానమే లేదు . కానీ హాలీ వుడ్   హీరో లు  - కేసింగులను మెడలోని గొలుసుకు లాకెట్ లాగ వేసుకుంటారు . మనమేసుకుంటే పోలీసులొచ్చి పట్టు కుంటారు . మరి ఈ ఇత్తడి కేసింగ్లు ఏమవుతున్నట్లు ?

యుద్ధం గొడవ తగ్గగానే - ప్రభుత్వాలు పేలని గుండ్లు - పేలని బాంబులు - పేలని రాకెట్లు - వదిలిపేయ బడ్డ గన్నులు ( ప్రజల చేతుల్లో పడకుండా ) వంటి వాటికోసం - యుద్ధ భూములలో వెతికిస్తాయి . అప్పుడు ఈ కేసింగ్లు ప్రభుత్వం వారికి చేరతాయి .

వారేమి చేస్తారు ? వాటిని మరొకసారి పరీక్షించి - ఆ ఇత్తడి ముక్కలు ( కేసింగ్లు) అన్నీ ఫౌండ్రిలో కరిగించి   - గంటలు చేస్తారు . అవి అడుగు కైవారం నుండి - పది అడుగుల కైవారం వరకూ ఉండే  గంటలు. ఇంట్లో వాడుకునే మాదిరి గంటలు కావు .  వాటిని  గుడులకు , బడులకు, మరియూ చర్చిలకు ఉచితంగా మరియు బహుమానంగా  అంద చేస్తారు . ఇట్లా ప్రతి సీసమూ చేస్తుంది .   వారి సొంత దేశపు గుడులు బడులకు మాత్రమే కాదు - ప్రపంచ వ్యాప్తంగా వున్నా  ప్రముఖ గుడులు  బడులనుండి ఎవరు అడిగిది వారికి  అంద చేస్తారు .

యుద్ధాల తరువాత మిగిలిన తుక్కు ఇత్తడిని ఇలాగే వాడాలన్న రూల్ ఏదన్నా వుందా ? లేదా ? అన్నది తెలియ రాలేదు . కానీ అన్ని దేశాలు కూడా ఇలాగె చేసాయి . ఎందుకు చేశాయి అన్నది కూడా తెలియ రాలేదు .

ఏ గుండు అయితే నిన్ను చంపిందో - దాని చేతనే నీకు శాంతి ప్రార్ధన చేయిస్తున్నాము -అని - అమరులైన సైనికుల ఆత్మలతో - చెప్పటానికి గుడి/చేర్చి గంటలు చేస్తూ ఉండ వచ్చు .

ఏ గుండు అయితే మీ వారిని ( పిల్లకు తండ్రి , అన్న , మామ బాబాబు ఇలా ఎవరైనా కావచ్చు ) బలికొని నీకు దుఃఖాన్ని మిగిల్చిందో - దాని చేతనే నీకు సంతోషం ఇప్పిస్తున్నాము " అని - చిన్నారులకు - చెప్పటానికి బడి గంటలు చేస్తూ ఉండ వచ్చు .
పిల్లలకు బడిగంటలో వున్నా సంతోషం ఎందులోనూ లేదు .
ఇది ఒక యాభై సంవత్సరాల క్రితం నాటి సంగతి.
నేడు తుపాకీ గుండ్లు కూడా ఎకో ఫ్రెండ్లీ గా తయారు చేస్తున్నారు . ఎకో ఫ్రెండ్లీ అంటే జింకు మరియు ఇతర లోహాలు కలగలిపిచేసిన బుల్లెట్ కేసింగులు అని . జింకు భూమి వేడికి , సూర్యుని వేడికి , నీటికి త్వరగా స్పందించి - తొందరగా కరిగి భూమిలో కలుస్తుందని .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి - స్వంత రచన


మా మనుమడు పిడుగు

అందరికీ ఉన్నట్లు మాకూ వంశోద్ధారకు డైన మనుమడు వున్నాడు . ఇప్పటికి అంటే 24-03-26 నాటికి ఒకటిన్నర సంవత్సరాల లోపు వాడైనాడు . ఇనప ముక్కల ను చూసి బంగారం చూసినట్లు సంతోషపడటం మా వంశ లక్షణం . ఈ లక్షణం మా మనుమడికి పూరాగా అబ్బింది . మీరు ఎన్ని వస్తువులన్నా ముందర పెట్టండి - ఒక ఇనుప బోల్టు , రెంచీ , తీసుకొని ఇక వాటితోనే ఆడతాడు .

పై పద్దతిగానే ఇవాళ ఒక పెద్ద రెంచీ తీసుకున్నాడు . వాకిట్లో ఆపి వున్నా స్కూటీ వద్దకు పోయాడు . ఆ రెంచీ పట్టి బండి చుట్టూ ప్రదక్షిణం చేసాడు . ఆ తరువాత వచ్చి ఒక పెద్ద బోల్టు తీసుకున్నాడు. ఇక మేమెవరమూ చెప్పకుండానే అబోల్టు తీసుకెళ్లి స్కూటీ ముందు చక్రానికి వుండే యాక్సిల్ కి ఆల్రెడీ బిగించి వున్నా ఓ బోల్టు పక్క ఇంకొంచం జాగా కనపడితే - ఈ బోల్టును అక్కడ పెట్టి తిప్పాడు . బోల్ట్ థ్రెడ్ ఎక్కింది . అప్పుడు రెండిం పెట్టి బోల్ట్ టైటు చేసే ప్రయత్నం చేసాడు . ఈ ప్రయత్నంలో కూడా రెంచీ కి వుండే రొండు వైపులను వాడి ఏది కరెక్టుగా సరిపోతుందో కనుగోనటానికి కూడా ప్రయత్నం చేసాడు .

పిల్లల ఐక్యూ పెంచటానికి వారిచేత అనేక పనులు చేయిస్తూ వుంటారు . ఎవరూ చెప్పకుండానే నేర్పకుండానే మా మనుమడి నట్టూ బోల్టు రెంచ్ యొక్క కంబినేషన్లన్ ఏమిటో తెలిసే వున్నాయి . ఇది తాత ముత్తాత తండ్రి యొక్క జీన్స్ మహత్యం అంటాను . ఇట్లా గొప్ప బ్రెయిన్ ప్రదర్శించి మా మనుమడు బుడుగు ను కాను పిడుగు గును అని రుజువు పరుచుకున్నాడు .

ఏదో సరదాకాని వాడు వాడిన రెంచీని - ఆల్రెడీ వాదించే బిగింప బడిన బోల్టును ఫోటో తీసి మీకు పోస్టు చేస్తున్నాను . గొప్ప అదృష్టవంతుడు మా వంశం లో పుట్టాడు అని కాక గొప్ప బుర్ర కలోడు మా ఇంట్లో పుట్టాడు అని నేను ఈ రోజు ఎంతో సంబర పడ్డాను .



మొన్న అనగా  24-06-23 న , మా మనుమడు పిడుగు అని నేను పెపుట్టిన పోస్టును 6750 మంది చూసినట్లు ,     వివిధరూపాలలో 204 మంది ఆ  పోస్టుకు స్పందించినట్లు ఫేస్ బుక్ వారు డేటా ఇచ్చారు .

ఇది ఇట్లా ఉండగా ఈ ఉదయం అనగా 26-03-26 న - మా మనుమడు అంతకు ముందువాడు ఆడి వదిలేసినా రెంచీని మరలా గుర్తుపట్టి దొరికించుకుని , దాన్ని అంటే ఆ రెంచీని తీసుకువెళ్లి అంతకు ముందు తానూ టైటు చేయకుండా వదిలేసినా నట్టును పూర్తిగా టైట్ చేయటానికి పూనుకున్నాడు .
మా మనుమడు మొదటసారి హ్యాండ్ టైట్ చేసిన తరువాత నేను బండిని మామూలుగానే వాడాను . కానీ ఆ నట్టు ఇప్పటికీ ఊడి పోకుండా వుంది .మా మనుమడు ముందుగా వెళ్లి ఆ నట్టు వంక చూసి - అది ఇంకా అక్కడే ఉండటం గమనించి - దానిని తాను పూర్తిగా టైటు చేయకుండా వదిలినట్లు గుర్తు చేసుకొని - వివిధ కారణాల దృష్ట్యా ఆ నట్టు ను టైటు చేయవలసిన భాద్యత తనకే వున్నదన్నట్లు ముఖం పెట్టి - రెంచీ పెట్టి ఆ నట్టును తనకు తృప్తి కలిగే దాకా తిప్పాడు . వాడి దెబ్బకు నట్టు టైటు ఐంది అనలేము కానీ - మునుపటి కంటే కొంచం నయం అన్నట్లు బిగిసింది .

టైటు కాకుండా వున్నా నట్టు ను టైటు చేయ వలసిన భాద్యత ఇంకా తనపై మిగిలి ఉన్నట్లు మా మనుమడు ప్రవర్తించాడు - ముందు ముందు బరువు భాద్యతలు గుర్తెరిగిన యువకునిగా ఎదుగుతాడు కదా అని ఆనందించాను .
ఇప్పటి యువతకు ఎంత వయసు వచ్చినా కానీ బరువు భాద్యతలు తెలీని ఈ రోజుల్లో వీడి ప్రవర్తన ఎంతో మెచ్చుకో తగ్గదని నా సంబరం.
అతడు రిపేర్ పని చేస్తుండగా తీసిన ఫోటోను తీసి – మీకోసం అని , మీరూ చూసిఆనందిస్తారు గదా అని - అతన్లో ఒక భాద్యత గల భావి భారత పౌరుడిని మీరు కూడా గుర్తిస్తారని ఆసిస్తూ పోస్ట్ చేస్తున్నాను .
ఇంతకూ వీడి పేరు ఉమా నిఖిల్ నందన్ . వీడి తాతా ముత్తాత , తండ్రి - దేనినైనా సరే రిపేర్ చేయటానికి ముందుకు ఊరికే రకం మనుషులు . వీడి తండ్రి ఏ ఐ అండ్ ఏం ఎల్ ప్రోగ్రామర్ . తండ్రి , తాతా , ముత్తాత ల జీన్స్ వీడి లోకి ప్రవహించాయి అనుకొందాము




6.కూచిపూడి డెంటిస్ట్ 24-03-26

"హలో బావగారూ .. మీ అమ్మాయిని చూసుకోవటానికి రమ్మన్నారు గా.. వచ్చి బస్సు దిగాము . మీ ఇంటికి దారి చెప్పండి " అని నేను అడిగాను . "అవునా ? అక్కడ కనపడిన ఏ ఆటో వాడినైనా అడగండి . డాక్టర్ గారిల్లు అంటే తీసుకొస్తారు " అని అయన అన్నాడు . మా లాయర్ అబ్బాయికి ఎదో డాక్టర్ సంభందం వచ్చిందని మేము ముందునుండే హుషారుగా వున్నాము . మేము ఆటో వాళ్ళని పిలిచి "డాక్టర్ గారింటికి" అంటే ఏ ఆటో వాడూ స్పందించలేదు . చివరి ప్రయత్నంగా మా బావ గారిని వర్ణించి అయన ఫోటోని సెల్ లో చూపెట్టాము.

"ఈయనా– ఈయన న రామలింగం మాస్టారు . రోజు మా సర్వీస్ ఆటోలో స్కూలు కి పోయి వస్తాడు " అని చెప్పి - ఒకడు ఆటో తీసుకొచ్చాడు .

మీరు అనవచ్చు గూగుల్ లొకేషన్ తీసుకోవచ్చు కదా అని , నిజమే కానీ అయన ఇవ్వలేదు .
`` తన పిత్ళ ప్రేమ కొద్దీ మా అమ్మాయి డాక్టర్ అని - ఆటో స్టాండులో ప్రచారం చేసుకోవటానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి - మాకు లొకేషన్ పంపలేదని మాకు ఓ అనుమానం వచ్చింది..

ఆ అమ్మాయిని చూసి "ఒకే" అండీ అని అన్నాము . "అయితే ఇంకేముంది ? బకెట్లో నాన పెట్టిన బట్టలు వుతక్క తప్ప నట్లు - మీరు "ఒకే" అన్నాక మనము మాట్లాడుకోక తప్పదు కదా ? అని అయన అన్నాడు . ఆపైన ఓల్డు విలన్ రాజనాల నవ్వినట్లు ఓ నవ్వు నవ్వాడు .

నవ్వి " మాకు కూడా మీ సంభందం నచ్చింది . అబ్బాయి లాయర్ అయినా గానీ తెల్లగానే వున్నాడు అని అమ్మాయి అన్నది . సరే మీది కూచిపూడి అని, అక్కడ సెంటర్లో మీకు ఒక అరా ఎకరం భూమి ఉందని చెప్పారు గా ? అది మాకు చాలా బాగా నచ్చింది .మీరు అక్కడ ఒక హాస్పిటల్ కట్టించి మీ కోడలి చేత ప్రాక్టీసు చేయించాలి " " అలాగా ? అమ్మాయి డెంటిస్ట్ డాక్టర్ కదా ? ప్రాక్టీసు నడుస్తదా ?"

" నడవకపోతే మీరు పూనుకొని నడిపించుకోవాలి . కూచిపూడి వూరికి - నాట్యం దృష్ట్యా ఎంతో పేరున్నది . ఆపేరును మనం సొమ్ము చేసుకుందాం . "కూచి పూడి" డెంటిస్ట్ అంటూ ప్రజలకు ప్రచారం చేద్దాము .ప్రజలు తేలిగ్గా కనెక్ట్ ఐ పోతారు. మీ కోడలు ఉచిత డెంటల్ క్యాంపులు నడిపి తన మూలంగా కూచి పూడికి మరింత పేరు తెప్పించాలని- అట్లాగే తనకు కూడా కూచిపూడి కున్నంత గొప్ప పేరు తెచ్చుకోవాలని నిర్ణయం తీసుకుంది. దీని కోసం అని మీ అబ్బాయి కూచిపూడిలోనే ఉంటూ , ఒక ఆటో వెనక సీటులో కూచుని , ఊరూరా తిరిగి ప్రచారం చేయాలి . ఫ్రీ డెంటల్ క్యాంపులు నిర్వహించాలి . క్యాంప్ ఓపెనింగ్ కి ఎమ్మెల్యే ని పిలుచుకు రావాలి . అవసరమైతే మీ అబ్బాయ్ మా అమ్మాయి సూచన మేరకు పేషేంట్ల పళ్ళ పాచి ని కూడా గీకాలి . మొత్తము మీదా మీ కూచి పూడి అనే పేరు వాడుకొని మా అమ్మాయి పైకి రావాలి . మీ వాడు ఆమెకు భర్త నైనందుకు మా అల్లుడు సంతోషించాలి . కూచిపూడి డెంటిస్ట్ అని ఈ ఏరియా అంతా మారు మోగి పోవాలి .. కూచి పూడి అనే పేరుకు అందరూ తేలికగా కనెక్ట్ అవుతారు కాబట్టి . మీ పని మరీ సులువు . చివరికి మీ కూచి పూడికి, మీ కోడలు వల్ల కీర్తి ప్రతిష్టలు కలగాలి . అమెరికా జనం కూచి పూడి నాట్యం చూడటానికి కూచి పూడి వచ్చినట్లు - ఆంధ్రా జనమంతా కూచి పూడి డెంటిస్ట్ ను చూడాలని కూచి పూడికి రావాలి . అదీ మా గోల్ . సరే ఇంకా ఏంటో చెప్పండి మాటాడు కుందాము "అని అయన అన్నాడు .

"ఏమున్నదండి . మీ సంభందం ఇంతటిది అనుకో లేదు . ఆటో వాలని అడిగినపుడు మేము ఎం బీ బీ ఎస్ డాక్టర్ ను చూడ వచ్చామా ఏంటి అన్న అనుమానం వేసింది . డెంటిస్ట్

అనేది - ఎం ఎస్, ఎం డీ , కన్నా గొప్పది అని మీ తండ్రి ప్రేమను బట్టి ఇప్పుడే తెలుసుకున్నాము . మాది కూచి పూడి ఏ కానీ
అమ్మాయిని కూచిపూడి డెంటిస్టు చేయటానికి మా తాహతు సరి పోదు " అని నేను అయన నుండి సెలవు పుచ్చుకున్నాను . డాక్టర్ చదివిన అమ్మాయి, అనులోనూ డెంటిస్టు డాక్టర్సంభందం అన్నపుడు మీరు అనుక్షణం అప్రమత్తం గా వుండాలి గాని- ఉత్సాహంతో గంతులేయొద్దని నా మనవి .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కథ

5.హోంలీ హోటల్. 23-03-26

హోంలీ టిఫిన్స్ అని, హోంలీ స్టే, అని ఇంటి తరహా భోజనం అని ఉంటాయి . అందులో హోమ్ ఉంటుందా అనిపిస్తుంది . ఉంటే తిన గలమా లేదా ? ఏమో అనిపిస్తుంది.

ఈ మధ్యన నాకొక హోటల్ కనపడింది . దానికి ఏ బోర్డు లేదు . కానీ అందులో హోము ఉందని నాకు అనిపించింది . మీరేమంటారో చూద్దారి అని అక్కడి సంగతులు చెపుతున్నాను

రోడ్డు పక్కాగా వేసిన తాటాకుల పందిరి కింద ఒకామె హోటల్ పెట్టుకుంది . ఆ పందిరి వెనకనే ఆమె ఇల్లు ఉంటుంది .
పిల్లల్ని స్కూల్ కి పంపే తల్లి దండ్రులు - ముఖ్యంగా తల్లులు స్కూల్ కి వెళ్లే తమ పిల్లలను ఈ హోటల్ పందిరికింద వున్నా అరుగు మీద కూచో పెట్టి వెడతారు .

పిల్లలు అడిగిన టిఫిన్ ని హోటల్ ఆమె పిల్లలకు ప్లేటు లో పెట్టి ఇస్తుంది . పెట్టిన టిఫిన్ తింటుండగా - వాళ్ళు వెళ్లాల్సిన స్కూల్ బస్సు వచ్చిందనుకోండి - హోటల్ ఆమె ఆ మిగిలిన టిఫిన్ ని - వాళ్ళతో పాటు తెచ్చుకున్న ఖాళీ బాక్స్ లలో సర్ది, వాళ్ళ స్కూల్ బుట్టలో పెట్టి వారిని బస్సులోకి పంపిస్తుంది . స్కూల్ పిల్లలను బస్సు లెక్కించాలని తల్లులు వస్తారు . వచ్చి “మేము ఇంకా కూరగాయలు తెచ్చుకోవాలి “ అని హోటల్ ఆమెకు చెప్పి వెళ్లి– మళ్ళా వెనక్కి వస్తారు . ఈ పాటికి పిల్లాలు తమకు కావాల్సిన టిఫిన్స్ తిన్నంత తిని ఇంకొంత వదిలేస్తారు .ముఖ్యంగా బొండాల పై పొరను తిని లోపల పిండిని వదిలేస్తారు . అట్టు అంచులు తిని మిగతాది వదిలేస్తారు .
ఇట్లాంటప్పుడు మన హోటల్ ఆమె , ఆ పిల్లలు తిని వదిలిన టిఫిన్లను పొట్లం కట్టి తల్లులకు ఇచ్చి “ ఇదిగోమ్మా మీ టిఫిన్లు” అంటుంది .
పిల్లలు తినకుండా వదిలిన్ది, తల్లులు తింటూ ఉండటం అన్ని ఇండ్లల్లోనూ జరుగుతూ ఉంటుంది . హోమ్ కదా అందుకని అట్లా తింటారు . ఇప్పుడు తమ పిల్లలు తినకుండా వదిలిన టిఫిన్ల పొట్లాలను ఇంటికి తీసుకెళ్లి తింటున్న తల్లులకు ఇది 100%హోములీ టిఫిన్ సెంటర్ . మీరు కాదంటారా ?

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి   సొంత కథ

4.పతివ్రతా మహత్యము        21-03-26

సుబ్బా మూర్తి  తన ఎదురుగా కూర్చున్నా తన భార్య కళ్ళే సీరియస్ గాను , ఆమె పక్కన కూచున్న " దాని తల్లి" వంక మిరియాలు  నమిలే వాడు చూస్తున్నట్లుగా నూ  చూస్తూ వున్నాడు . ఇదే పంథాలో ఇద్దర్నీ మార్చీ మార్చీ కూడా చూస్తున్నాడు. చూస్తున్న కొద్దీ సుబ్బా మూర్తిలో అసహనం పెరగటం తప్ప వేరే ప్రయోజనం ఏదీ కలగటం లేదు  .తల్లీ కూతుళ్లు కలిసి ఆదివారపు సాయంత్రపు టిఫిన్గా ఎదో గొప్ప పదార్థమే తయారు చేస్తున్నారు . సుబ్బా మూర్తి అత్తా గారు , పచ్చి మిర్చి అల్లము  వెల్లుల్లి వంటివి పెద్ద ముక్కలు తరిగి పక్కన పెడుతూ ఉంటే ,సుబ్బా మూర్తి భార్య -- ఆయా ముక్కలను అందుకొని, చిన్న చిన్న ముక్కలు గ మారుస్తున్నది. అప్పుడు సుబ్బా మూర్తి అత్తగారు   "మరీ అంత చిన్న ముక్కలు కాదె " అని కూతురికి అభ్యంతరం తెలియ చేస్తున్నది . ఈ మొత్తాన్ని మిక్సీ లో వేసి రుబ్బేసేదే అయినపుడు - ఈ తతంగం అంతా ఎందుకు ? ఏమి వండ దలుచుకున్నారో అది వండి నా మొఖాన పడవేస్తే , అట్లా పోయి ఫ్రెండ్స్ తో తిరిగి వద్దును గా?  ఒకవేళ నన్ను బయటకు పంపటం ఇష్టం లేక ఇట్లా చేస్తున్నారా ? అనే ఆలోచనతో సుబ్బా మూర్తి అసహనం ఒక లెవెల్ దాటి వెళ్ళింది .ఆడవారు ఏ పని చేసినా టీవీ స్ చూసుకుంటూ చేస్తారని వేరే ప్రత్యేకం గా చెప్పాల్సిన పని లేదన్న ఉద్దేశ్యం తో నేను ఇప్పటివరకూ చెప్పలేదు కానీ ఆ తల్లీ కూతుళ్లుఇద్దరూ  టీవీ చూసుకుంటూనే మిర్చి  కట్ చేసు కుంటున్నారు .  జరుగుతున్నా విలంబనానికి టీవీ ఏ కారణమని  మీరు అనుకోవటానికి ముందే సుబ్బా మూర్తి కూడా అట్లాగే అనుకున్నాడు . అనుకుని ,చేతిలో వున్నా మంచి నీళ్ల గ్లాసు టీవీ మీదకు విసిరాడు . టీవీ ఎన్నో కొన్ని ముక్కలైంది . ముక్కలు ఎన్నో చూడకుండానే సుబ్బా వీధిలోకి పడ్డాడు .

సుబ్బా అటూ ఇటూ , వారితో వీరితో,   అంత సేపు ఇంతసేపు అని చెప్పటానికి వీలు లేనంతసేపు  గాలికి  తిరిగి,  గాలిలో తిరిగే  పిట్టా గూటికి చేరినట్లు–  ఇంటికి చేరాడు . సుబ్బా ఇంట్లోకి వచ్చి చూద్దుడు కదా ? అచ్చం ఇందాకటిలానే  అత్తగారు భార్యా , ఇందాకటి టీవీ నే చూస్తూ కనిపించారు."

టీవీ ఎట్లా పని చేసింది ?" అని సుబ్బా అడిగాడు .

"ఐదు రూపాయలు పెట్టి ఫెవీ క్విక్ తెచ్చుకొని టీవీ ముక్కలు అంటూ పెట్టుకున్నాము ."అన్నది సుబ్బా అత్తగారు .

" అట్లా అంటిస్తే టీవీ పని చేస్తాదా?  "

ఆ షెఫీక్విక్ తో పాటు మా పాతివ్రత్యాన్ని కూడా వాడాము". అని అత్తాగారు అంది . సుబ్బామూర్తి భార్య తన పుస్తెలను కళ్ళకు అదుముకుంది .

" ఈ కాలం లో కూడా ఇట్లా ఉంటుందా ?"అని సుబ్బా విస్మ్మయం తో అడిగాడు

."స్త్రీలు ఉన్నంత కాలము ప్రాతి వ త్యము అనేది ఉంటూనే ఉంటుంది . అప్పటి వారు ఆనాటి అవసరాన్ని బట్టి ఇనుపగుగ్గిళ్లు వండారు . ఇప్పటి అవసరాన్ని బట్టి మేము టీవీ అతుకు పెట్టుకున్నాము .ఇట్లా ఎవరైనా అంటే ఏ పతివ్రతా ఐన చేయగలదు " అన్నది సుబ్బా అత్తగారు .

" మీ అమ్మాయి ఇంతటిది అని నేను అనుకోలేదు"

" అది నిజమే నండీ అల్లుడు గారూ . తనలో పతివ్రతా సెక్తి వున్నదని ముందుగా నాకూ , అమ్మాయికి కూడా తెలీదు . మీరు భళ్ళున టీవీ పగలకొట్టినాకా - మా అమ్మాయి మీ మాడు పగల కొట్టకుండా - వంటింట్లోకి పమారుగెత్తి పోవటం చూసాక, తనలో , ఓర్పు సహనం అనే పతివ్రతా లక్షణాలు మెండుగా వున్నాయని నాకు తోచి "అమ్మాయీ నీలో పతివ్రతా లక్షణాలు నిండుగా , పూరాగా వున్నవే . వాటిని ఎందుకు వృధా పోనివ్వలే? . రా .మనము మన ప్రాతి వత్యా మహత్యాన్ని ఉపయోగించి టీవీ అతుకు పెటుకుందాము" అన్నాను. ఆలా మేము టీవీ ని పనిచేయించాము" అన్నది అత్తగారు .

సుబ్బూ భార్య ఉల్లి గారెలు ప్లేటులో పెట్టుకు వచ్చి - తినండి అని సుబ్బూ చుబుకం పట్టుకున్నది ."ఇదియే ది టాప్ మోస్ట్ ప్రతివ్రతా లక్షణము కదా ?" అని సుబ్బా మూర్తి పొంగి పోయేడు . తన భార్య పతివ్రత అయినపుడు పొంగి పోనీ మొగవాడు ఉండదు కదా ? ఆ చొప్పున పొంగిపోయాడు .

"ఇక టీవీ లు పగల కొట్టి కూడా ప్రయోజనం లేదని " మెగా మొగ మూడాకొడుకులు అందరూ తెలుసుకోవాలే అని --- .వారణాసి ఉమా శ్రీ రామకృష్ణ అఫ్ అమరావతి సొంత కథ.

**3.** పార్సెల్ తెచ్చుకున్న ఖర్మ**---** మొదటిగా 22-1-23 న మళ్ళా 18-3-26న

ప్రతి వారం చివర్న - అంటే ఆదివారం నాడు మనం హోటల్ కి వెళ్లి ఇడ్లీ నో, వడ నో, పూరీ నో, ఉల్లి అట్టునో , పెసరట్టు ఉపమా నో, పార్సెల్ కట్టి ఇమ్మని అడుగుతాము . అడగటం హోటల్ యజమానిని అడుగుతాము . అప్పుడు ఆ పార్సెల్ ఇట్లా తయారు అవుతుంది .

యజమాని కింద చాలా మంది వుంటారు . అందులో ఒకడు  మీ చేతిలోకి వచ్చే ఇడ్లీ లేదా పూరి లేదా అట్టు లేదా గారె సైజు ఎంత ఉండాలో  నిర్ణయిస్తూ ఉంటాడు.  .వీడి తరువాత ఇంకొడుంటాడు. వీడు ఏ చట్నీ లో ఏమి కలపాలి ? మిర్చి ఎంత వేయాలి  ? కొత్తిమీర ఎంత వేయాలి ?కరేపాకు  ? ఉప్పు , నిమ్మఉప్పు ,  రంగు  ఎంత కలపాలి ? సాంబారులో పప్పెంత వేయాలి ? అనేసి నిర్ణయించే హక్కు కలిగి ఉంటాడు . ఇంకా ఇంకొకడుంటాడు మీ పార్సెల్ లో ఎంత చెట్నీ వేయాలో, ఎంత కారం పొడి వేయాలో. ఎంత అల్లము  చెట్నీ వేయాలో - దాంతో పాటు సాంబార్ కానీ కూర్మా గాని ఇవ్వచ్చునో లేదో నిర్ణయిస్తూ ఉంటాడు . వీడి తరువాత ఇంకొడుంటాడు .  ఈయన తరిగిన ఉల్లిపాయ లేదు కాబట్టి ఉల్లి దోస లేదని చెప్పు - కూర అయిపోయింది - కాబట్టి పూరీ లేదని చెప్పు అని ఆదేశాలిస్తూ వుంటాడు . ఇంకా ఒకడుంటాడు . వాడి నిర్వాకం వల్ల వాళ్ళ ఒక్కో సారి మీ పార్సెల్ తారు మారు అవుతుంది . ఇడ్లీ కి బదులు   బోండా పార్సెల్ వస్తుంది . పెసరట్టు ఉపమా ప్లేస్ లో ప్లెన్ పెసర వస్తుంది . ఇడ్లీతో సాంబార్ మిస్ అవుతుంది . గారితో కారం పొడి వచ్చి , అల్లం చెట్నీ మిస్ అవుతుంది .అసలువాడైన హోటల్ యజమాని చూస్తూ ఉండగానే పొరపాటున లేదా గ్రహపాటునా పై వన్నీ జరిగి పోతాయి. ఇలా అనేక మంది పూనుకోవటం వల్ల చివరికి మీకో పార్సెల్ అందుతుంది . అందులో మీబు కోరింది ఉందొ లేదో పార్సెల్ విప్పేదాకా మీరు చెప్పలేరు .

చివరి కి పార్సెల్ వాడు ఏమి ఇచ్చాడో అది తినక తప్పదు- అదీ జీవిత సత్యం .  లేదంటే మళ్ళీ హోటల్ కెళ్ళి అక్కడ మాట్లాడి , పోట్లాడి , వాళ్ళదయతో కావాల్సింది తెచ్చుకోవాలి.  మొత్తం మీద పార్సెల్ తెచ్చుకున్న ఖర్మ అనుభవించక తప్పదు .

ఇప్పుడు పైన చెప్పిన పార్సెల్ కర్మ సిద్ధాంతాన్ని వేదాంతానికి , మనిషికి అన్వయిద్దాము;

ప్రతి వారం చివర్న - అంటే ఆది వారము నాడు మనము హోటల్ కి వెళ్లక తప్పనట్లు– జన్మ చివరిలో పైలోకం నే హోటల్ కి వెళ్లక తప్పదు . వెళ్లి ఇడ్లీ పూరీ బోండా గారె దోస లాంటి పునర్జన్మ ఇమ్మని అడుగుతాము . అడగటం స్వర్గం లోకం యజమాని అయినా దేముడినే అడుగుతాము . అప్పుడాయన " మనం ఇచ్చిన పుణ్యేము అనే డబ్బు లెక్క చూసుకొని " “వీరడిగిన పార్సెల్ కట్టివ్వన్డిరా  " అని ఆర్డర్ ఇస్తాడు . దేముడిని అడగటం హోటల్ యజమానిని అడిగినట్లు గానే అడిగాము . కానీ మన మరుజన్మ అనే పార్సెల్ మాత్రం ఆయన కింద వున్నా చిన్న దేముడ్లు కడతారు . మరుజన్మ అనే పార్సెల్ లో ఎంత ఆనందం అనే చెట్నీ వేయాలో, ఎంత దుఃఖం అనే కారం పొడి వేయాలో, ఎంత అనారోగ్యం అనే అల్లం  చెట్నీని వేయాలో - దాంతో పాటు సంపద అనే సాంబార్ కానీ చదువు అనే కూర్మా గాని ఇవ్వచ్చునో లేదో, ఇస్తే ఎంత ఇవ్వాలో ఈ పార్సెల్కట్టే వాడే నిర్ణయిస్తాడు . వీడిని తప్పిస్తే ఇడ్లీ లేదా పూరి లేదా అట్టు లాంటి శరీర ఆకారం ఎల్లా ఉండాలో , ఎంతఉండాలో ఏ రంగులో ఉండాలో , ఏ సైజు ఉండాలో ఏమిటో నిర్ణయిస్తూ వుండే ఇంకో చిల్లర  దేముడుంటాడు .

ఏ చట్నీ లో ఏమి కలపాలి ? ఉప్పెంత ? సాంబారులో పప్పెంత ? అనేసి నిర్ణయించే వాడి లాగా , నీమనసులో ఏమి ఆలోచనలు కలగాలి , నీవు ఎప్పుడు పొంగి పోతావు , ఎప్పుడు కుంగిపోతావు , ఎప్పుడు నవ్వుతావు, ఎప్పుడు ఏడుస్తావు వంటిది నిర్ణయించే మరొక చిల్లర దేముడువుంటారు . ఉల్లిపాయ లేదు కాబట్టి ఉల్లి దోస లేదని చెప్పు - కూర అయిపోయింది కాబాట్టి- పూరి లేదని చెప్పు అని చెప్పే వాడి లాగానే ఇంకో చిల్లర దేముడు .ఈయన ఎవరంటే మీదెగ్గర పుణ్యం అనే డబ్బు ఉన్నా కూడా కూడా మీరు కోరిన పార్సెల్ లాంటి జన్మనివ్వని మొండి దేముడు . వీడు యజమానికి మొగుడు లాంటివాడు

ఎందరో చిన్న దేముళ్ళు పూనుకోవటం వల్ల మీకు మీ మరుజన్మ అనే పార్సెల్ అందుతుంది . ఒక్కో సారి పార్సెల్ తారు మారు అవుతుంది -అబ్బాయిలా వుండే అమ్మాయిలగాను - అమ్మాయిలాగా వుండే అబ్బాయి లాగానూ పుడతారు . ఇడ్లీ డబ్బులకు బోండా పార్సెల్ వస్తుంది . పెసరట్టు ఉపమా - డబ్బులకు ప్లెన్ పెసర వస్తుంది అనుకున్నాము కదా ? అంటే పిచ్చోడు మహారాజుగా పుడతాడు . మేధావి నిరుపయోగి అవుతాడు . ఇడ్లీతో సాంబార్ మిస్ అవుతుంది అంటే ఎంత సంపాదించినా పైసా నిల్వదన్నట్లు ఉంటుంది జీవితం . గారితో కారం పొడి వచ్చి అల్లం చెట్నీ మిస్ అవుతుంది . అంటే ఉత్తప్పుడు తెలివి పెరిగి - పరీక్షలో ను ఇంటర్వ్యూ లోను మైండ్ బ్లాక్ అవుతుంది . ఇదంతా పార్సెల్ దేముడి మహిమలు .ఈ
పార్సెల్ చికులన్నీ రద్దు కావాలంటే ఈ చిల్లర దేముళ్ళ మహిమలను గుర్తించి మారు మూల గుళ్లో కూచుని వారి గురించి కూడా ధ్యానం చేయాలి .

అసలువాడైన హోటల్ యజమానిలాంటి పెద్ద దేముడు చూస్తూ ఉండగానే పొరపాటున లేదా గ్రహపాటునా పై వన్నీ జరిగి పోతాయి . చివరి కి పార్సెల్ వాడు ఏమి ఇచ్చాడో అది తినక అంటే ఆ జీవితం అనుభవించక తప్పదు . లేదంటే మళ్ళీ హోటల్ కెళ్ళి - అంటే మరుజన్మ ఎత్తి -అక్కడ నుండి కావాల్సింది తెచ్చుకోవాలి . ఏడూ లోకాలు , మూడు లోకాలు అనేవి వున్నవి కాదా ? అవియే వేరు వేరు హోటల్ లు . ఒక హోటల్ లో అనుకున్న పార్సెల్ రాలేదనుకుంటే వేరే హోటల్కి పోయినట్లు , ఈ జన్మ నచ్చలేదనుకుంటే - చేసే పుణ్యం లెవెల్ పెంచుకుని , ఇంకా పై లోకాలకి పోవాలి . అక్కడనుండి పార్సెల్ తెచ్చుకోవాలి . ఇంకా పై లోకంలోకూడా పార్సెల్ అనేది చక్కగా ఇస్తారు అనే గ్యారెంటీ లేదు .మొ త్తం మీద పార్సెల్ తెచ్చుకున్న ఖర్మ అనుభవించాలి -పార్సెల్ తో వచ్చినవి తిని తీరాలి .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కధ

**2..** తలుపు తీయవే ప్రాణ సఖీ **..** **18-01-23** మరల **17-03-26**

దూర్వాసుల వినాయక బాబు రాత్రి ఎనిమిది గంటలకు ఇంటికొచ్చాడు . ఎదో తాగి వచ్చాడు లే అనుకోవద్దు . ఆఫీసులో అలిసిపోయి, బాస్ చేతిలో నలిగిపోయి , సరైన కారణంతోనే ఇంటికి లేటుగా వచ్చాడు . వచ్చే దారిలో " నా కొత్త పెళ్ళాము ఇంటిలో ఒంటరిగా వుంది . కానీ ఆఫీసర్ని ఏమీ చేయలేము" అని ఆవేదన చెందుతూ - ఆఫీస్ బాస్ చివరి నిమిషం లో చెప్పిన పనిని చెత్త బుట్టలో పారవేసి - స్టీమ్ ఇంజనులా ఇంటికొచ్చాడు .దూర్వాసుల వినాయక బాబు ఇంటి పేరుకు వన్నె తెచ్చే మనిషే అనాలి . మాటల్లో మంటలు . కంటి లోనుండి నిప్పు కణికలు తెప్పిస్తాడు రాలుస్తాడు . కొత్తగా సంసారం పెట్టినాక , ఇంకా కొత్త తనం వదలని భార్య మీదకూడా ఓ సారి అగ్గి కురిపించాడు. ఆమెకు ఆ భయం ఇంకా పోలేదు ."దూర్వాసు" వాకిట్లో నిలబడి తలుపు బాది " ఏయ్ తలుపు తెరూ" అని అరిచాడు . మర్యాదగా తలుపు తట్టవచ్చు . కానీ ఆఫీసులో తాను ఎంతో కష్టపడి వచ్చినట్లు , జీతం డబ్బులు వూరికే రావటం లేదు" అని భార్య తీసుకోవాలన్న ఉద్దేశ్యంతో తలుపు బాదాడు , ఉద్దేశ్యం మంచిది కాకపోవటవల్లనే అనుకుందాము , తలుపు రణ భేరీ లా మోగింది ఈ సౌండుకి ఆమె పెళ్లి వంటింట్లో దాక్కున్నది. దేమునిముందు నుంచున్నది . ఎంతకీ తలుపు తెరవబడటం అనేది జరగక పోవటం వల్ల మనవాడు చచ్చినట్లు వీధి అరుగు మీదనే కూచొని అక్కడే శయనం చేసాడు .మరునాడు ఉదయం పాల ప్యాకెట్లు వచ్చినపుడు ఎట్లాగో తలుపు తెరుచుకుంది .మనవాడు ఒక్క వుదుటన లేచి తలుపు సందులో కాలు ఇరికించి గృహప్రవేశం చేసాడు . ఈ కొద్ది లోపే ఆపిల్ల పరుగెత్తి కెళ్ళి - మళ్ళీ కిచెన్లో దూరి తలుపులు వేసుకుంది .దీనికి గాను మనవాడు తన సహజ స్వభావం కొద్దీ , ఆపిల్ల మీద కారం మిరియం నూరవలసిన మనిషే ను . కాదనను వీలు లేదు .ఇప్పుడు ఓపిక లేక ఆగాడు . .ఓపిక లేనందువల్ల సహజ సౌమ్య మూర్తి ఎట్లాగునా మాట్లాడుతాడో అట్లాగా మాటలు మొదలుపెట్టి " ఎంత అరిచి నాగానీ తలుపు దీయలేదేమి లక్ష్మీ ? మనము రాధ కృష్ణులగా మారితిమా ఏమి ? ఇది మన తొలి ప్రణయ కలహము మనుకున్నచో ఎంతో చాలా బాగున్నది . ఇలాగే మనము మరలా మరలా ప్రణయ కలహాలు ఆడుకుందాము " అన్నాడు . చివరికి తలుపు చాటున వున్నా ఆ మనవాడి ఇల్లాలు మౌనం వీడి వీణ వంటి స్వరంతో " ఏమోనండి మీరు మొన్నటిలా అరుస్తారని - భయపడ్డాను . తలుపు తీయమని ఎట్లాగ అరిచారో ,తలుపు తీసినాకకూడా అట్లాగే అరుస్తారని భయమేసింది "" నా బంగారం .. నేను నిన్నెందుకు అరుస్తాను . నిన్ను చూడాలని గుర్రం వాలే ఆఫీసు నుండి పరిగెత్తుకొచ్చాను తెలుసా ?" "ఇప్పుడు అట్లాగే అంటారు కానీ అప్పుడైతే గారెంటీగా అరిచే ఉండేవారు .నాకు తెలుసు . గారెంటీగా ఎందుకు అరిచే వారంటే - మీకు ఎలుకంటే ఎంతో భయం కదా ? ఎట్లా దూరాయో? రొండు ఎలుకలు ఇంట్లో దూరాయి . వాటిని చూశారంటే మీరు ఇల్లంతా గంతులేసి మంచాలు కంచాలు విరగ దొక్కుతారు. పైగా ఒక ఇనుప ఊచ నాచేతికి ఇచ్చి దాన్ని పొడిచి చంపే దాకా నా మీద సణుగుతూనే వుంటారు " అవిగాక "ఎం నిద్రపోతున్నావా ? గాడిదలు కాస్తున్నావా ? ఎలుకలు ఇంట్లోకి దూరుతుంటేఏమి చేస్తున్నట్లు ? అంటూ నా మెదడు తింటారు . ఇది కాకా మీరు వచ్చేటప్పటికి బెడ్ రూంలోని ఏసీ ఆన్ చేసి రూమ్ కూల్ చేసి పెట్టాలని ఒక రూల్ కదా . అలా పెట్ట నందుకు మీరు అనేక సార్లు నన్ను అరిచారు కూడా . నిన్న రాత్రి ఏసీ రిమోట్

పని చేయక ఏసీ ఆన్ కాలేదు. ఈ భయాలు మనసులో ఉంచుకొని రాత్రంతా ఎలుకలను వెతుకుతూ , పేటాడుతూ ,అనుకోకుండా ఏసీ రిమోటు ను తొక్కేసాను . చివరికెలాగో తెల్లవారు ఘాము దాటే సరికి రెండు ఎలుకను పొడిచేసాను .ఇప్పుడు ఏసీ సంగతి చూద్దాము అని బెడ్ రూంలోకి వెళ్లి రిమోట్ ను నొక్కాను . ఎందు దువల్లనో ఏమో ఏసీ ఆన్ అయ్యింది . ఆ చల్ల గాలి తగలగానే మంత్రం వేసినట్లు నిద్ర ముంచు కొచ్చింది . మీరంటే భయం లేక తలుపు తీయలేదనుకునేరు . నన్ను క్షమించండి . మీరు . క్షమించానని చెబితే ఈ కిచెన్ తలుపులు తీసుకొని , కాఫీ పట్టు కొని బయటికొస్తాను .ఆఫీసుకు లేట్ అయ్యిందని నామీద ఎగర వద్దు " అన్నది . .ఇవాళ్టి రోజున వినాయక బాబుకు ఆఫీస్ ఎగవేసే అవకాశమే లేదు . ఎందుకంటే నిన్నటి వర్క్ అస్త వ్యస్తంగా చేసి బాస్ మోహన్నా పారవేసి వచ్చాడు కదా ? దానికి గాను ఇవాళ బాసుదేగ్గరికి వెళ్లి ఆయన క్షమాపణలు కోరుకోవలసిన రోజు . కాబట్టి తప్పదు . కిచెన్ తలుపు తీసుకొని బయటకి వచ్చిన ప్రాణ సఖి అందించిన కాఫీ టిఫిన్ కానించి అతడు ఎనిమిది కల్లా ఆఫీస్ బయలు దేరాడు .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కధ

**1..బ్రాహ్మణులలో వడుగు గురించి.**

వేదాలు బ్రహ్మ దేముని ముఖ స్వరూపములు . బ్రహ్మ ముఖం నుండి పుట్టిన వారు కనుక , తండ్రిని పోలి ఉన్న కొడుకులన్నపేరు తెచ్చుకోవటం బ్రాహ్మణులకు జీవన గమ్యము . ఇక క నిజ జీవితంలో కూడా ఇతడు తండ్రిని పోలిన న కొడుకు అని ఎవరన్నా పేరు తెచ్చుకుంటే - ఆ పేరు ఇటు తండ్రికి అటు కుమారునికి వన్నె తెస్తుంది . ఇట్లగా వేదశాస్త్ర జ్ఞ్యానము సంపాదించటం బ్రాహ్మణుని విధి. వాటిని సంపాదించినవారిని గౌరవించటం , క్షత్రియుల ప్రధమ విధి . క్షత్రియులు వేద ధర్మాలని నిలపెట్టటం లేదని కోపించి న పరశు రాముడు వారిని దండించాడు . శ్రీ రాముడు , వేద ధర్మానికి కట్టు బడి ఉండటం వల్ల, పరశు రాముడు అంతటితో తన అవతార పరి సమాప్తి చేసాడు .. శ్రీ రాముడు ఋషులను గౌరవించి వారి శిష్యత్వం స్వీకరించి .. వారికి పాదాభి వందనాలు చేసాడు . ఈ రకంగా ప్రభువు చే , గౌర వింప దగిన వాడు , నికార్సు బ్రాహ్మడై ఉండాలా ? కాదా ? లేకపోతే శ్రీ రాముని వంటి వారినుండి కూడా మర్యాద మన్నన ఎలా పొందుతారు ?

నికార్సు బ్రాహ్మణులు అంటే ఎవరు ? బ్రాహ్మలు అన్య కులస్థులను మోహించి పెండ్లాడి సంతానాన్ని కనే వీలుంది . వీరికి పుట్టిన వారు , బీజ దృష్ట్యా లేదా పితృ స్వామ్య వ్యవస్థ ప్రకారము బ్రహమణులే. { ఈనాటి చట్టం కూడా తల్లీ తండ్రి వి పేరు పేరు కులాలు అయినపుడు తండ్రి కులమే పిల్లల కులమని చెపుతుంది.} కానీ క్షత్రియులు వీరిని గురువులుగా

అంగీకరించ లేక పోయారు రు ..అలా అని వారిని సూద్రుల కింద చూడలేక పోయారు . కానీ తమ మంత్రుల గా అంగీకరింప గలిగారు .

నికార్సు బ్రాహ్మలు .. 8 వ సంవత్సరంకల్లా వడుగు చేసుకొని వేదపాఠనం వేపు అడుగులు వేయాలి .అని ఒక నియమం ఉన్నట్లు ఎందరో మాట్లాడుతారు . దీని వెనుక వున్నా కారణము ఏమిటి ?
8 వ సంవత్సరాన పిల్లవాడికి జరిగిన వడుగు " ఈ పిల్లవాడు " శుద్ధ బ్రాహ్మడు" అని సమాజానికి చాటుతుంది . ఆ వయసున్న పిల్లలకు వడుగు ముహూర్తం పెట్టిన వారు , వడుగుకు హాజరైన దీవించిన సామాజికులు మొదలగు వారంతా కూడా ఈ పిల్లవాడు శుద్ధ బ్రాహ్మడు అని అంగీకరించినట్లు అవుతుంది. శుద్ధ బ్రాహ్మడు మాత్రమే నేర్వవలిసిన విద్యలున్నవని , అని భావించిన గురువుకి వీరే బడి పిల్ల కాయలు . ఎనిమిదవ ఏటా జరిగిన వ డుగే " వీడు " శుద్ధ బ్రాహ్మడు" అంటూ గురువుకు లభించిన ప్రమాణ పత్రము.

వేద బ్రాహ్మలు మాత్రమే రాజులు ,మరియూ ఇతర పాలకుల నుండి నమస్కారాలు అందుకుని, తిరుగు ఆశీర్వచనం చేస్తారు. వారు చేయించుకుంటారు . వేదం నేర్చిన వీరే రాజులకు గురువులు . రాజుకు పేరే రాజ్యాంగం అనే పుస్తకం లేదు . బ్రాహ్మణుని నుండి విన్న వేదమే వారి రాజ్యాంగము. అందువల్ల రారాజు లైనా సరే రాంజ్యాంగాన్ని తెలుసు కోవాలంటే బ్రాహ్మణుడి ద్వారానే తెలుసుకోవాలి . వేదము ఏమి చెబుతున్నదో బ్రాహ్మడి నుండి తెలుసుకోవాలి .

2) ఎనిమిది - ఆ వయసు దాటినాక ఉపనయనం చేయరాదని ఎక్కడా లేదు . చేయవచ్చు .. కానీ ఆ వయసు దాటినాక పిల్లవాడికి జరిపే ఉపనయనం ..పిల్లవాడు నికార్సు బ్రాక్మాడు కాదని , తండ్రి స్వయంగా అంగీకరించి నట్లు, సామాజికులు కూడా అంగీకరించినట్లు అవుతుంది . ఇప్పుడీ పిల్లవాడికి వేద విద్య నేర్చే అధికారం రాదు . గురువులు వేదానికి బదులు , లౌకిక విద్యలు , మంత్రం , తంత్రం, జోస్యం, యుద్ధ కళలూ నేర్పేతయారు రు. వీరే రాజులకు గురువులకు బదులు మంత్రులు అవుతారు .

ఒక పిల్ల వాడు రాజుకు .. గురువుగా ఉండి సంపాదిస్తూ - రాజపూజ్యం గా బ్రతికితే హాయా ? మంత్రిగా ఉండి దినదిన గండం నూరేళ్ళ ఆయుశ్శూ" గా బ్రతికితే హాయా ? ?

పై ఆలోచనతో " బ్రాహ్మణులూ అందరూ " తమ అందరి పిల్లలకీ" 8 వయస్సుకు వడుగు చేయటం .. తమ జాతి ఆచారంగా చేసుకున్నారు .

ఈనాటి మనము , 8 సంవత్సరాల వయస్సుకు వడుగు చేసి నా , వాళ్ళకు వేదం చెప్పించి " వేద బ్రహ్మలుగా చేసి , సర్వత్రా పూజ్యనీయులుగా చేయించాలన్న ఉద్దేశ్యం లో లేము . ఆలా లేని సమాజంలో వున్నాము .

8 సంవత్సరంలో జరిగే వడుగు సద్బ్రాహ్మణత్వాన్ని చూపిస్తుంది . ఆ తరువాత జరిగే వడుగు కేవలం బ్రాహ్మణత్వాన్ని చూపిస్తుంది . సూద్రత్వాన్ని మాత్రం చూపించదు .వెలుగు కానిది చీకటి అవనట్లు .. సద్బ్రాహ్మణం కానిది సూద్రమ్ అవదు .

వెలుగు , చీకటి మధ్య సన్నని అంతరం వున్నదని తెలుసు . అలాంటిది లేదని వాదించే వారు వుంటారు .ఎనిమిదేండ్ల వయసుకు వడుగు కానీ వారు సూద్రుడిగా ఏమీ మారడు . మన భావనలోనే లోపం వున్నది అనుకోవాలి. , మనలోని కన్న తల్లి రక్తం పోయి , మన , ఆలనా పాలనా చూచిన ఆయా రక్తం అయ్యిందా ?

8 సంవత్సరాల తరువాత వడుగు చేస్తే .. బ్రాహ్మణుడు సూద్రుడు కాదు .. అతని జీవిత ఫందా వేదాల వేపునుండి ఇంకో వేపుకు. మళ్లిస్తున్నాము అంతే .. అని గ్రహించాలి .

మా పిల్ల వాడికి ఎనిమిదేళ్లు రాగానే వడుగు లేదా సూద్రుడై పోతాడు" అని వడుగుకు ప్లాన్ చేసిన వారిని నిన్న చూసాను . అందుకని నేను 7-1-19 లో రాసిన వ్యాసాన్ని మళ్ళా ఎడిట్ చేసి ఇపుడు పోస్ట్ చేసున్నాను

( by. Varanasi Sree Rama krishna / 7-1-19 )

# The end